



ధర్పల్లిలో అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్

రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి : కలెక్టర్

ధర్పల్లి, జూన్ 3 (ఆంధ్రజ్యోతి): భూ సమస్యల శాశ్వత పరిష్కారం కోసం ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన భూభారతి చట్టం అమలులో భాగంగా నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు రైతులకు సూచించారు. మంగళవారం మండలంలోని గోవింద్‌పల్లి గ్రామంలో నిర్వహించిన భూభారతి రెవెన్యూ సదస్సులో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ రైతులతో మాట్లాడి వారి సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. భూభారతి చట్టంలోని అంశాలను వివరిస్తూ రైతుల సందేహాలను నివృత్తి చేశారు. ఇప్పటికే జిల్లాలోని మెండోరా మండలంలో పైలెట్ ప్రాతిపదికన రెవెన్యూ సదస్సులు జరిపి క్షేత్ర స్థాయి పరిశీలన పూర్తి చేశామన్నారు. ప్రస్తుతం జిల్లాలోని మిగతా 32 మండలాల్లో గల అన్ని రెవెన్యూ గ్రామాల్లో ఈనెల 20వరకు సదస్సులు నిర్వహించేలా ప్రణాళికలు రూపొందించామని తెలిపారు. తహసీల్దార్, నాయబ్ తహసీల్దార్ల నేతృత్వంలో రెండు బృందాలను నెలకొల్పి ప్రతీ రోజు మండలంలో రెండు గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు జరిపేలా చర్యలు తీసుకున్నామన్నారు. కలెక్టర్ వెంట నిజామాబాద్ ఆర్డీవో రాజేంద్రకుమార్, తహసీల్దార్ శాంత, సిబ్బంది ఉన్నారు.

రెవెన్యూ సదస్సులు ప్రారంభం

- జిల్లాలో ప్రారంభమైన రెవెన్యూ సదస్సులు
- ఈనెల 20 వరకు 32 మండలాల్లోని 445 గ్రామాల్లో సదస్సుల నిర్వహణ
- సదస్సులో భూ సమస్యలపై రైతుల నుంచి ఫిర్యాదుల స్వీకరణ
- ఆగస్టు 14లోపు పరిష్కరించే విధంగా అధికారుల ఏర్పాట్లు



రెవెన్యూ సదస్సులో పాల్గొన్న వ్యవసాయ రైతు కమిషన్ సభ్యుడు గడుగు

నిజామాబాద్, జూన్ 3 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): జిల్లాలో రెవెన్యూ సదస్సులు మంగళవారం ప్రారంభమయ్యాయి. భూ భారతి చట్టం ప్రకారం అన్ని గ్రామాల పరిధిలో భూములకు సంబంధించిన సమస్యలను పరిష్కరించేందుకు ఈ సదస్సులను నిర్వహిస్తున్నారు. ప్రతీరోజు మండలానికి రెండు గ్రామాల పరిధిలో సదస్సులను నిర్వహించి రైతుల నుంచి ఫిర్యాదులను స్వీకరిస్తున్నారు. భూముల సమస్యలను పరిష్కరించడంతో పాటు పట్టాదారు పాసు పుస్తకాల్లో సవరించి నమోదు చేయనున్నారు. జిల్లాలోని మెండోరా మండలం మినహా మిగతా మండలాల్లో భూ భారతి చట్టం అమల్లో భాగంగా రెవెన్యూ సదస్సులను ప్రారంభించారు. మెండోరా మండలంలో గత నెలలో సర్వే చేయడంతో పాటు పైలెట్ ప్రాజెక్టు కింద అన్ని గ్రామాల్లో సదస్సు లను నిర్వహించి భూములకు సంబం ధించిన ఫిర్యాదులను స్వీకరించారు. వాటిని పరిష్కరించేందుకు చర్యలు చేప డుతున్నారు. ఆ మండలం మినహాయించి జిల్లాలోని 32 మండలాల పరిధిలో ఈ సదస్సుల నిర్వాహణకు ఏర్పాట్లు చేశారు. జిల్లాలోని 445 రెవెన్యూ గ్రామాల్లో ఈ సదస్సులను నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. మొత్తం గ్రామాల పరిధిలో సదస్సులను పకడ్బందీగా నిర్వహించేందుకు 32 మండలాల పరిధిలోని తహసీల్దార్లు, నాయబ్ తహసీల్దార్ల ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. మొత్తం మండలాల పరిధిలో 50 బృందాలను ఏర్పాటు చేసి ఈ రెవెన్యూ సదస్సులను చేపట్టారు. బోధన్ డివిజన్ పరిధిలో 14, నిజామా బాద్ డివిజన్ పరిధిలో 19, ఆర్మూర్ డివిజన్ పరిధిలో 17 బృందాలను ఏర్పాటు చేశారు. ఈ బృందాల ఆధ్వర్యంలో ప్రతీరోజు 2 గ్రామాల పరిధిలో ఈ సదస్సులను నిర్వహించే విధంగా ఏర్పాట్లు చేశారు. రెవెన్యూ సదస్సుల కోసం ఆయా మండలాల తహసీల్దార్లను ఇన్‌చార్జిలుగా నియమించారు. వీరి ఆధ్వర్యంలోనే గ్రామాల్లో సదస్సులను నిర్వహించడంతో పాటు భూములకు సంబంధించిన ఫిర్యాదులను స్వీకరిస్తారు. జిల్లాలో ధరణి వచ్చినప్పటి నుంచి భూములకు సంబంధించిన ఎన్నో సమస్యలు ఉన్నాయి. ఎక్కువ మంది రైతులు చిన్న సమస్యలతోనే కార్యాలయాల చుట్టూ తిరిగారు. భూములకు సంబంధించి భూ రికార్డులలో పేర్ల తప్పులు, విస్తీర్ణంలో హెచ్చు తగ్గులు, వారసత్వ భూములు, భూ స్వభావంలో తప్పులు, నిషేధిత జాబితాలో ఉన్న భూముల సమస్యలు, సర్వే నెంబర్ మిస్సింగ్, పట్టాదారు పాసుపుస్తకం లేకపోవడం, భూములను నవీనీకరించడం వంటి అంశాలపై ఈ సదస్సుల్లో దరఖాస్తులను స్వీకరిస్తున్నారు. రెవెన్యూ సదస్సులు ఈనెల 20న పూర్తి కాగానే దరఖాస్తులను వేరిఫికేషన్ చేస్తారు. క్షేత్రస్థాయిలో పర్యటించి రైతులు ఇచ్చిన ఫిర్యాదుల ఆధారంగా భూ భారతి చట్టం ప్రకారం విచారణ జరిపి నిర్దేశిత గడువులోగా వాటిని పరిష్కరిస్తారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈనెల 20 వరకు రెవెన్యూ సదస్సులను నిర్వహించి అన్ని గ్రామాల పరిధిలో ఈ దరఖాస్తులను స్వీకరిస్తారు. వచ్చిన ఫిర్యాదుల వేరిఫికేషన్ పూర్తి చేసి ఆగస్టు 14లోపు పరిష్కరించే విధంగా

మిగతా 8వ పేజీలో...

డిచ్‌పల్లిలో..

డిచ్‌పల్లి జూన్ 3 (ఆంధ్రజ్యోతి): మండలంలోని సుద్దులం గ్రామంలో మంగళవారం నిర్వహించిన భూ భారతి రెవెన్యూ సదస్సులో కలెక్టర్ పాల్గొని రైతులతో మాట్లాడారు. వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. భూభారతి చట్టంలోని అంశాలను వివరిస్తూ రైతుల సందేహాలను నివృత్తి చేశారు. భూసమస్యలు పరిష్కరించి రైతులకు వారి భూములపై పూర్తి హక్కులు కల్పించేందుకు ప్రభుత్వం భూభారతి చట్టం అమలు చేస్తుందని కలెక్టర్ సూచించారు. నిర్ణీత షెడ్యూల్‌ను అనుసరిస్తూ గ్రామాల్లో అధికారులు ఉదయం నుంచి సాయంత్రం వరకు అందుబాటులో ఉండి దరఖాస్తులు స్వీకరిస్తారని అన్నారు. ఈ సందర్భంగా రైతు గుర్తింపు కార్డులకు రిజిస్ట్రేషన్ ప్రక్రియ, హెల్ప్ డెస్క్, జనరల్ డెస్క్ ఆర్జీలు స్వీకరించేందుకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రాజేంద్రకుమార్, తహసీల్దార్ సతీష్‌రెడ్డి, రెవెన్యూ ఇన్స్‌పెక్టర్ సంతోష్, అధికారులు పాల్గొన్నారు.



వివరాలు వెల్లడిస్తున్న సీపీ సాయిచైతన్య

దొంగల ముఠా అరెస్టు

- వివరాలు వెల్లడించిన సీపీ సాయిచైతన్య

నిజామాబాద్ అర్బన్, జూన్ 3 (ఆంధ్రజ్యోతి): నగరంలోని 6వ టౌన్ పోలీసు స్టేషన్ పరిధిలో తాళం వేసిన ఇళ్లను టార్గెట్ చేసుకొని వరుస దొంగతనాలకు పాల్పడుతున్న ఎనిమిది మంది సభ్యులతో కూడిన ఘరానా దొంగల ముఠాను పోలీసులు అరెస్టు చేశారు. మంగళవారం పోలీసు కమిషనరేట్‌లోని కమాండ్ కంట్రోల్ రూమ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సీపీ సాయిచైతన్య వివరాలు వెల్లడించారు. హైదరాబాద్‌తో పాటు వివిధ ప్రాంతాల్లో ఇళ్లలో దొంగతనాలకు పాల్పడుతున్న ముఠా సభ్యులను అరెస్టు చేసి వారి నుంచి 15 తులాల బంగారం, వాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు సీపీ తెలిపారు. నగరంలోని 6వ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో తాళం వేసిన ఇళ్లనే లక్ష్యంగా చేసుకొని దొంగతనాలకు పాల్పడుతున్న కేసులపై విచారణ చేపట్టగా హైదరాబాద్‌కు చెందిన మహమ్మద్ అమీర్ అనే వ్యక్తి నిజామాబాద్‌లో పలువురిని పరిచయం చేసుకొని చోరీలకు పాల్పడుతున్నట్లు గుర్తించామన్నారు. సీసీటీవీ ఫుటేజీ ఆధారంగా మహమ్మద్ అమీర్‌ను అదుపులోకి తీసుకొని విచారించగా వరుస చోరీల గురించి తెలిసినట్లు సీపీ తెలిపారు. ఏసీపీ రాజావెంకట్‌రెడ్డి ఆధ్వర్యంలో పక్కా ప్రణాళికతో పూర్తిస్థాయి విచారణ చేయగా 8 మంది ముఠా సభ్యులను పట్టుకున్నట్లు తెలిపారు. విచారణలో మొత్తం 24 దొంగతనాలకు పాల్పడటంతో పాటు 39 కేసుల్లో ఈ ముఠా సభ్యులు నిందితులుగా ఉన్నట్లు పోలీసులు గుర్తు చేశారు. దొంగిలించిన బంగారు ఆభరణాలు, ఇతర విలువైన వస్తువులను షేక్ వసీంకు ఇచ్చే వారని బంగారాన్ని మల్కాపూర్‌కు చెందిన మోహన్‌కు అమ్మేవారని వాటిని తక్కువ ధరకు తీసుకొని నగదు ఇచ్చేవారని తెలిపారు. హైదరాబాద్ శివారులోనూ 15 ఆటోలను ఈ ముఠా దొంగిలించినట్లు నిందితులు ఒప్పుకున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ ముఠాలో మహమ్మద్ అసీఫ్, వసీమ్, సోహెల్, జావెద్ ఖాన్, రియాజ్, అలీ, ఆసీఫ్ ఖాన్‌లను అరెస్టు చేసినట్లు పోలీసులు తెలిపారు. వీరు గతంలో అనేక నేరాలకు పాల్పడి జైలుకు కూడా వెళ్లి వచ్చినట్లు సీపీ తెలిపారు. షేక్ వసీమ్ 8 కేసులలో నిందితుడిగా ఉండగా ఇతనిపై హైదరాబాద్‌లోని మీర్‌పేట్ పోలీసు స్టేషన్‌లో పీడీయాక్ట్ కూడా నమోదు అయింది. షేక్ సోహెల్ గతంలో 7 కేసుల్లో నిందితుడిగా ఉండగా మహమ్మద్ అమీర్ 21 కేసుల్లో నిందితుడిగా ఉన్నట్లు పోలీసులు తెలిపారు. మహమ్మద్ అబ్దుల్ అసీఫ్ 10 కేసుల్లో, జావిద్ ఖాన్ 5 కేసుల్లో, మోహన్ గాంజా కేసులలో నిందితులుగా ఉన్నట్లు వారు తెలిపారు. నిందితుల నుంచి 15 తులాల బంగారం, షిఫ్ట్ డిజైర్ కారు, పల్సర్ బైక్, హోండా బైక్, ప్యాషన్ ప్లస్ బైక్‌లను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. సమావేశంలో ఏసీపీ రాజావెంకట్‌రెడ్డి, సౌత్ రూరల్ సీఐ సురేష్‌కుమార్, 6వ టౌన్ ఎస్సై వెంకట్రావ్, తదితరులు ఉన్నారు.

ఈ నెల 7న బ్యాడ్మింటన్ ఎన్నికలు

సుభాష్‌నగర్, జూన్ 3 (ఆంధ్రజ్యోతి): అండర్-17, 19, సీనియర్ బ్యాడ్మింటన్ ఎన్నికలు ఈ నెల 7న జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు అధ్యక్ష, కార్యదర్శులు కర్నాటి వాసు, కేవీ కిరణ్‌కుమార్‌లు తెలిపారు. జిల్లాస్థాయి ఎంపికలు మోపాల్ మండలంలోని ఫిట్‌నెస్ క్లబ్‌లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ ఎంపికలో ప్రతిభకనబర్చిన క్రీడాకారులు రాష్ట్రస్థాయి పోటీలో పాల్గొంటారని తెలిపారు. మిగతా వివరాల కోసం 9490815229, 9440007576 నెంబర్లను సంప్రదించాలని కోరారు.



నర్సరీలో సిద్ధంగా ఉన్న వివిధ రకాల మొక్కలు

వన మహోత్సవానికి సర్వం సిద్ధం

- అటవీ శాఖ, పంచాయతీరాజ్ శాఖల ఆధ్వర్యంలో నర్సరీల నిర్వహణ
- శాఖల వారీగా లక్ష్యాన్ని నిర్దేశించిన జిల్లా యంత్రాంగం
- జిల్లా లక్ష్యం 51లక్షల 49వేల 300 మొక్కలు నాటాలని నిర్ణయం
- ప్రజలకు పూలు, పండ్ల మొక్కల పంపిణీకి అధికారుల ఏర్పాట్లు
- జూన్ మొదటి, రెండో వారంలో వన మహోత్సవ కార్యక్రమం

సుభాష్‌నగర్, జూన్ 3 (ఆంధ్రజ్యోతి): వన మహోత్సవ కార్యక్రమానికి జిల్లా యంత్రాంగం సర్వం సిద్ధం చేసింది. జిల్లా వ్యాప్తంగా ఈయేడాదికి 51లక్షల 49వేల 300 మొక్కలను నాటాలని అధికారులు నిర్ణయించారు. జిల్లాలో అటవీ శాఖ, పంచాయతీరాజ్ శాఖల ఆధ్వర్యంలో ఇప్పటికే నర్సరీలను నిర్వహిస్తున్నారు. వర్షాలు ముందుగానే రావడంతో అధికారులు జూన్ మొదటి లేదా రెండో వారంలో వన మహోత్సవ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసేందుకు సిద్ధం చేశారు. జిల్లాలో ఎన్ని మొక్కలు నాటాల్సి ఉంటుంది అనేది శాఖల వారీగా లక్ష్యాలను నిర్దేశించారు. అటవీ శాఖ, పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో సుమారు 50లక్షలకు పైగా మొక్కలను ఇప్పటికే సిద్ధం చేశారు. జిల్లాలోని వివిధ ప్రభుత్వ శాఖలకు మొక్కలను నాటడం లక్ష్యంగా నిర్దేశించారు. సుమారు 45 డిపార్ట్‌మెంట్‌లకు కలిపి 51లక్షల 49వేల 300 మొక్కలను నాటేందుకు సన్నద్ధం చేశారు. ఇందులో లక్షా 76వేల మొక్కలను పంచనున్నారు.

5లక్షలకు పైగా పంపిణీకి సిద్ధం..

అటవీ శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా నర్సరీలను ఏర్పాటు చేసి మొక్కలను పెంచుతున్నారు. జిల్లా వ్యాప్తంగా ఆర్మూర్ డివిజన్‌లో, నిజామాబాద్ డివిజన్‌లలో నర్సరీలను ఏర్పాటు చేశారు. ఆర్మూర్ డివిజన్‌లో పోచంపాడ్, రావుట్ల, దేవున్‌పల్లి, చిన్నాపూర్ నర్సరీలో సుమారు 3లక్షల మొక్కలను, నిజామాబాద్ డివిజన్‌లో ఎస్ఎన్‌పూర్, మోస్రా, చందూర్, నాగారంలో సుమారు 3లక్షల మొక్కలను పెంచుతున్నారు. ఫారెస్టు యంత్రాంగం సుమారు 5లక్షలకు పైగా మొక్కలను పెంచి వాటిని వివిధ శాఖలకు అందజేయనున్నారు.

జిల్లాలో 530 నర్సరీల్లో మొక్కలు..

వన మహోత్సవానికి మొక్కల పంపిణీకి జిల్లాలోని వివిధ నర్సరీలో మొక్కలు సిద్ధంగా ఉన్నాయి. ఈ సంవత్సరం జిల్లా వ్యాప్తంగా 530 నర్సరీలో మొక్కలను పెంచుతున్నారు. సుమారు ఒక్కో నర్సరీలో 8వేలకు పైగా మొక్కలను పెంచుతున్నారు.

మిగతా 8వ పేజీలో...

> **వన మహోత్సవానికి మొక్కలు సిద్ధం..**
> : సుధాకర్‌రావు, ఫారెస్ట్ డివిజనల్ ఆఫీసర్, నిజామాబాద్
>
> రాష్ట్ర ప్రభుత్వం వన మహోత్సవం తేదీని నిర్ణయించగానే జిల్లాలో వన మహోత్సవం కార్యక్రమాన్ని నిర్వహిస్తాం. ఇప్పటికే అటవీ శాఖలో నర్సరీలను ఏర్పాటు చేసి మొక్కలు పెంచాం. సుమారు 5లక్షలకు పైగా మొక్కలను నర్సరీలో పెంచాం. మొక్కలను పంపిణీ చేసేందుకు సిద్ధంగా ఉన్నాం. జూన్ మొదటి రెండు వారాల్లో వన మహోత్సవ కార్యక్రమం చేపడతాం.

చిరుజల్లులకే చిత్తడి చిత్తడి!

- అసంపూర్తిగా కోనాపూర్-భూషన్ పేట్ రహదారి
- బురదలో కూరుకుపోతున్న వాహనాలు
- రాకపోకలకు ఇక్కట్లు పడుతున్న గ్రామస్థులు
- పట్టించుకోని అధికారులు, ప్రజాప్రతినిధులు

7

అలంకార ప్రాయంగా సెంట్రల్ లైటింగ్

7

- నిర్వహణ లోపంతో వెలగని లైట్లు
- చీకట్లోనే వార సంత నిర్వహణ
- ఇక్కట్లు పడుతున్న వ్యాపారులు
- పట్టించుకోని అధికారులు

రేషన్ పంపిణీకి సర్వర్ సమస్య

- ఈ నెల నుంచి మూడు నెలల రేషన్ బియ్యం ఒకేసారి
- రేషన్ షాపులకు పరుగులు తీస్తున్న లబ్ధిదారులు
- నూతన సాఫ్ట్‌వేర్‌పై రేషన్ డీలర్లకు అవగాహన కరువు
- తరచూ సర్వర్ మొరాయించడంతో పంపిణీలో ఆలస్యం

7

వానాకాలం సాగు షురూ



డొంకేశ్వర్‌లో పసుపు వేస్తున్న దృశ్యం

- జిల్లాలో మొదలైన వానాకాలం పంటల సాగు
- పసుపు, మొక్కజొన్న, సోయా పంటలు వేస్తున్న రైతులు
- బోధన్ డివిజన్ పరిధిలో ఇప్పటికే మొదలైన వరి సాగు
- వానాకాలంలోనూ సన్నాల సాగుకే రైతుల మొగ్గు

నిజామాబాద్, జూన్ 3 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): జిల్లాలో వానాకాలం పంటల సాగు మొదలైంది. రైతులు ఆరుతడి పంటల సాగు మొదలు పెట్టారు. పసుపు, మొక్కజొన్న, సోయా పంటలను వేస్తున్నారు. బోర్లు ఉండి నీళ్లు ఉన్న రైతులు ముందుగానే విత్తనాలు వేస్తున్నారు. గత నెలలో అకాల వర్షాలతో పాటు నైరుతి రుతుపవనాలతో వర్షాలు పడటంతో దుక్కులు సిద్ధం చేసిన రైతులు ప్రస్తుతం సాగు మొదలు పెట్టారు. విత్తనాలు వేయడంతో పాటు డ్రిప్ ద్వారా నీటిని అందిస్తున్నారు. ఆరుతడి పంటలైన పసుపు సాగుతో పాటు అంతర్ పంటగా మొక్కజొన్నను వేస్తు న్నారు. జిల్లాలోని పలు ప్రాంతాల్లో ఈ పంటలతో పాటు కంది, పెసర సాగును కూడా చేస్తున్నారు. బోధన్ డివిజన్ పరిధిలోని రైతులు ముందస్తుగా నార్లు పోయడంతో నాట్లను వేస్తున్నారు. ఈ వానాకాలంలో కూడా రైతులు వరిసాగుకే ఎక్కువగా మొగ్గు చూపుతున్నారు. సన్నరకం నారుమళ్లను సిద్ధం చేశారు. ప్రభుత్వం బోనస్ ఇస్తుండటంతో జిల్లాలో ఎక్కువ మొత్తంలో ఈ పంటనే సాగు చేస్తున్నారు. కాగా, వ్యవసాయ శాఖ అధికారులు మాత్రం నీరు వసతి లేని వారు ఇప్పుడే విత్తనాలు వేయవద్దని కోరుతున్నారు.

ఆరుతడి పంటల సాగకు సన్నద్ధం

జిల్లాలో ఆరుతడి పంటలతో పాటు వరిసాగుకు సిద్ధమవు తున్నారు. గత నెల చివరి వారంలో అకాల వర్షాలు వారం రోజుల పాటు పడటంతో రైతులు దుక్కులను సిద్ధం చేశారు. వానాకాలం పంటను సాగు చేస్తున్నారు. జిల్లాలో ఈ సంవత్సరం వానాకాలంలో భారీగా పంటలు సాగు అవుతాయని వ్యవసాయ శాఖ అధికారులు అంచనా వేశారు. జిల్లా వ్యాప్తంగా 5లక్షల 61వేల 266 ఎకరాల్లో పంటలు సాగు అవుతాయని అంచనా వేశారు. దీనిలో వరి 4లక్షల 37వేల 135 ఎకరాల్లో సాగు అవుతుందని అంచనాకు వచ్చారు. వరి తర్వాత మొక్కజొన్న సాగు ఎక్కువ గా అవుతుందని అంచనా వేశారు. జిల్లాలో గత నెలలో చివరి వారంలో వర్షాలు పడటంతో ఆరుతడి పంటలను రైతులు సాగు చేస్తున్నారు. జిల్లాలో పసుపుతో పాటు మొక్కజొన్న వేస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా పసుపు ఈ సంవత్సరం 20వేల ఎకరాలకు మించి సాగు అవుతుందని అంచనా వేశారు. ఆర్మూర్, ఆలూర్, మాక్లూర్, నందిపేట, డొంకేశ్వర్, జక్రాన్‌పల్లి, బాల్కొండ, ముప్కాల్, మెండోరా, వేల్పూర్, ఏర్గట్ల, మోర్తాడ్, కమ్మర్‌పల్లి మండలాల పరిధిలో ఈ పసుపు సాగును మొదలు పెట్టారు. గత నాలుగు రోజులుగా ఈ పంటను వేస్తున్నారు. పసుపుతో పాటు అంతర్ పంటగా మొక్కజొన్న సాగు కొనసాగిస్తున్నారు. ఈ రెండు పంటలే కాకుండా సోయా పంటల సాగును కూడా రైతులు చేపట్టారు. వీటితో పాటు కొంత మంది రైతులు పెసర, కంది పంటలను కూడా వేస్తున్నారు. మరో రెండు భారీ వర్షాలు పడిన తర్వాత వేస్తే విత్తనాలు సక్రమంగా మొలకెత్తుతాయని వ్యవసాయ అధికారులు, శాస్త్రవేత్తలు సూచి స్తున్నా డ్రిప్ అవకాశం ఉన్న రైతులు ఈ పంటలను వేస్తున్నారు. జిల్లాలో ఆర్మూర్ డివిజన్ పరిధిలో ఎక్కువగా ఈ ఆరుతడి పంటలను సాగు చేస్తున్నారు. జూన్ నెలలోనే ఆరుతడి పంటలు వేయాల్సి ఉండటంతో రైతులు విత్తనాలను వేస్తున్నారు. పసుపు సాగు చేస్తున్న రైతులకు కూలీల కొరత ఉన్నా ఎక్కువ మొత్తంలో వెచ్చించి సాగును కొనసాగిస్తున్నారు. ఇతర ప్రాంతాల నుంచి కూలీలను పిలిపిస్తూ పసుపును వేస్తున్నారు.

భారీగా వరిసాగుకు అంచనా

జిల్లాలో ఈ వానాకాలంలో భారీ ఎత్తున వరిసాగు చేసేందుకు రైతులు సిద్ధమవుతున్నారు. ఇప్పటికే నారుమళ్లను సిద్ధం చేశారు. ఈ వానాకాలంలో కూడా ఎక్కువగా సన్నరకాలను సాగు చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. మోస్రా, చందూర్, వర్ని, కోట గిరి మండలాల పరిధిలోని కొన్ని గ్రామాల పరిధిలో నాట్లను కూడా మొదలు పెట్టారు. వ్యవసాయ అధికారుల లెక్కల ప్రకారం 80 శాతానికి పైగా వరిసాగు చేసే రైతులు సన్నరకం నారుమళ్లనే సిద్ధం చేసుకుంటున్నారని అంచనా వేశారు. ప్రభుత్వం బోనస్ ప్రకటించడంతో ఎక్కువ మంది సన్నరకం సాగుకు మొగ్గు చూపుతున్నారు. భారీ వర్షాలు పడితే ఎస్సారెస్పీతో పాటు నిజాంసాగర్, గుత్ప, అలీసాగర్ నుంచి నీటి విడుదల చేయనుండటంతో గత రెండు సీజన్‌లలాగానే ఈ సీజన్‌లకు కూడా వరిసాగు కోసం రైతులు సిద్ధమవుతున్నారు.

రైతుల రుణాలకు ఏర్పాట్లు

జిల్లాలో రైతులు సాగుకు సిద్ధం కావడంతో రుణాలను అందించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. బ్యాంకుల వారీగా పంట రుణాల లక్ష్యాన్ని నిర్దేశించారు. జిల్లాలో ఈ వానాకాలంలో 2500 కోట్ల రూపాయలు పంట రుణాలను అందించాలని లక్ష్యంగా నిర్ణయించారు. రెండు సీజన్‌లు కలిపి 4826 కోట్ల రుణాలను అందించేందుకు ఏర్పాట్లను చేశారు. రైతులు వేసే పంటల ఆధారంగా స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం పంట రుణాలను అందించేందుకు సిద్ధమవుతున్నారు. ఆయా మండలాల పరిధిలోని బ్యాంకుల్లో రైతులకు రుణాలు అందించేందుకు ఏర్పాట్లను చేశారు. జిల్లాలో పంటల సాగు మొదలైందని రైతులు ఆరుతడి పంటలను వేస్తున్నారని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వీరయ్య తెలిపారు. భారీ వర్షాలు పడిన తర్వాత పంటలు వేస్తే ఇబ్బందులు ఉండవని వర్షాలు లేని సమయంలో వేస్తే మొలకెత్తడంలో ఇబ్బందులు ఏర్పడుతాయని ఆయన తెలిపారు. రైతులు నీటి వసతి ఆధారంగా పంటలు వేయాలని కోరారు. రైతులకు కావాల్సిన ఎరువులను అందుబాటులో ఉంచామని తెలిపారు.



నగరంలో మాట్లాడుతున్న రైతు కమిషన్ సభ్యుడు గడుగు గంగాధర్



జల్లాపల్లిలో రికార్డులను పరిశీలిస్తున్న బోధన్ సబ్ కలెక్టర్



తాళ్లరాంపూర్‌లో దరఖాస్తులు స్వీకరిస్తున్న తహసీల్దార్ మల్లయ్య

రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి

● రైతు కమిషన్ సభ్యుడు గడుగు గంగాధర్

నిజామాబాద్ అర్బన్, జూన్ 3 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా రూపొందించిన భూభారతి చట్టం ద్వారా రైతుల దీర్ఘకాలిక సమస్యలు పరిష్కారం అవుతాయని రైతు కమిషన్ సభ్యుడు గడుగు గంగాధర్ అన్నారు. నగరంలోని సీఎస్ఐ మైదానంలో మంగళవారం నిర్వహించిన రెవెన్యూ సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూభారతి పోర్టల్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో ఏళ్లుగా భూ సమస్యలతో ఇబ్బందులు పడుతున్న రైతులకు లాభం చేకూర్చేందుకు రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తుందన్నారు. భూ వివాదాలు లేని తెలంగాణ లక్ష్యంగా రైతుల భూ సమస్యల శాశ్వత పరిష్కారం కోసం గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం రూపొందించిన ధరణి స్థానంలో ఈ నూతన భూభారతి పోర్టల్‌ను రూపొందించిందన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి, రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిలకు ధన్యవాదాలు తెలిపారు. భూభారతి చట్టం ద్వారా ప్రతీ రైతుకు ఆధార్ కార్డు లాగా భూధార్ కార్డు ఇవ్వడం జరుగుతుందని గ్రామస్థాయిలోనే రెవెన్యూ సేవలు, చట్ట బద్ధ హక్కుల నమోదు, సాదాబైనామాల క్రమబద్ధీకరణ, పకడ్బందీగా మ్యుటేషన్, భూ రికార్డుల సవరణ చేయడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని ప్రతి యొక్క రైతు సద్వినియోగం చేసుకొని తమ సమస్యలను పరిష్కరించుకోవాలన్నారు. ఈ సమావేశంలో నార్త్ ఎంఆర్‌వో విజయ్‌కుమార్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ ప్రభాకర్, సంబంధిత అధికారులు, రైతులు పాల్గొన్నారు.

కోటగిరి: భూ సమస్యల శాశ్వత పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం భూభారతి చట్టాన్ని ప్రవేశపెట్టిందని, భూ సమస్యలు ఉన్న వారు రెవెన్యూ సదస్సులో అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలని బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో పేర్కొన్నారు. పోతంగల్ మండలంలోని జల్లాపల్లి గ్రామంలో మంగళవారం రెవెన్యూ సదస్సును బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో పరిశీలించారు. జల్లాపల్లి గ్రామంలో సుమారు 40కి పైగా వివిధ రకాల దరఖాస్తులు వచ్చాయి. పట్టాపాస్ బుక్కుల్లో ఉన్న భూమికి, సాగులో ఉన్న భూమికి తేడా ఉండడంతో పాటు పాస్ బుక్‌లో సర్వే నెంబర్లు, పేర్ల నమోదులో తప్పులు దొరినట్లు పలువురు ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ గంగాధర్, ఉప తహసీల్దార్‌లు అజీజ్, మధు తదితరులున్నారు.

బోధన్‌రూరల్: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెవెన్యూ సదస్సులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో అన్నారు. మంగళవారం సాలూర మండలంలోని మందర్నా గ్రామంలో రెవెన్యూ సదస్సులో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూములకు సంబంధించి ఎలాంటి సమస్యలు ఉన్న స్థానిక తహసీల్దార్‌కు దరఖాస్తు చేసుకోవాలన్నారు. దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు. ఎప్పటికప్పుడే రైతుల సమస్యలను పరిష్కరించేలా చూడాలని ఆయన పేర్కొన్నారు. అనంతరం నాగన్‌పల్లి గ్రామంలో రెవెన్యూ సదస్సులో ఆయన పాల్గొన్నారు. గ్రామంలో రైతుల దరఖాస్తులను స్వీకరించారు. రైతుల సమస్యలను వెంటవెంటనే పరిష్కారం అయ్యేలా చూడాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బోధన్ తహసీల్దార్ విఠల్, సాలూర మండల తహసీల్దార్ శశిభూషణ్, మందర్నా రవి, రైతులు, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎర్గట్ల: భూ సమస్యలు పరిష్కారమే ధ్యేయంగా రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నామని తహసీల్దార్ మల్లయ్య తెలిపారు. మంగళవారం మండలంలోని తాళ్లరాంపూర్ గ్రామంలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు. అందులో భాగంగా గ్రామంలోని పలువురు రైతుల నుండి భూ సమస్యలు, పాస్ బుక్ సమస్యలు, రీ సర్వే, మ్యుటేషన్‌కు సంబంధించి రైతుల నుండి 78 దరఖాస్తులు స్వీకరించారు. రైతులు తమ సందేహాలను రెవెన్యూ సదస్సుల ద్వారా సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ మలయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ సదానంద్, కిరణ్, సుధాకర్, రాకేష్, వెంకటేష్, రెవెన్యూ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

సిరికొండ: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన భూభారతి (ఆర్‌వోఆర్) చట్టం రైతులకు మేలు చేస్తుందని రైతుల వద్దకే ప్రభుత్వం పేరుతోనిర్వహిస్తున్న రెవెన్యూసదస్సులు మంగళవారం సిరికొండ మండలం రావుట్ల, గడ్కోల్ గ్రామాల్లో ప్రారంబమయ్యాయి. రావుట్లలో తహసీల్దార్ రవీందర్‌రావు, గడ్కోల్లో నాయబ్ తహసీల్దార్ ప్రవీణ్‌కుమార్ రెవెన్యూ సదస్సులనుప్రారంబించి రైతుల నుండి ధరఖాస్తులను స్వీకరించారు.ఈ సదస్సులకు రైతులు తరలివచ్చి తమ భూముల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ధరఖాస్తులు చేసుకున్నారు. సదస్సు ప్రారంబంలో తహసీల్దార్ రవీందర్‌రావు, నాయబ్ తహసీల్దార్ ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ భూముల సమస్యలు ఉన్న ధరఖాస్తులు చేసుకోవాలని ప్రష్కారం కోసం ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెల్తామని రైతులకు హామీ ఇచ్చారు.

మోపాల్:రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకే ప్రభుత్వం భూభారతి సదస్సులను నిర్వహిస్తుందని మోపాల్ మండల తహశీల్దార్ రామేశ్వర్ అన్నారు. మంగళవారం మండలంలోని ఠాణాకుర్దు గ్రామంలో భూభారతి సదస్సు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా రైతులు వివిధ సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వాటి పరిష్కారం కోసమే ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో భూభారతి సదస్సు కార్యక్రమాలను చేపట్టిందని తెలిపారు. వారం రోజుల పాటు ఈ సదస్సులు మండలంలోని ఆయా గ్రామాల్లో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను నేరుగా రెవెన్యూ అధికారులకు వినతిపత్రాల ద్వారా సమర్పించాలని కోరారు. సదస్సుకు వచ్చిన రైతుల వద్ద నుండి దరఖాస్తులను అధికారులు స్వీకరించారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ, మండల స్థాయి అధికారులతో పాటు మాజీ సర్పంచులు జలేందర్‌రెడ్డి, నారాయణ రెడ్డి, సూర్యరెడ్డి, అనంత్‌రెడ్డి, వీడీసీ, గ్రామ రైతులు పాల్గొన్నారు.

మాక్లూర్:మండలంలోని చిన్నాపూర్ గ్రామంలో మంగళ వారం రెవెన్యూ సదస్సును నిర్వహించారు.ఈసందర్భంగా తహసీల్దార్ శేఖర్ భూభారతి పై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పలు ధరఖాస్తులను స్వీకరించారు.ఈకార్యక్రమంలో రెవెన్యూసిబ్బందితోరైతులు పాల్గొన్నారు.

జక్రాన్‌పల్లి: మండలంలోని నారాయణపేట్, మనోహర బాద్ గ్రామంలో మంగళవారం భూభారతి రెవెన్యూ సదస్సులను నిర్వహించారు. ఈ రెండు గ్రామాలలో జరిగిన రెవెన్యూ సదస్సులో తమ భూసమస్యలను పరిష్కరించాలని రైతులు ధరఖాస్తులు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ కిరణ్మయి,ఆర్ఐప్రవీణ్,ప్రజాప్రతినిదులు, అధికారులు, రైతులు పాల్గొన్నారు.

బాల్కొండ: బాల్కొండ మండలం జలాల్‌పూర్ గ్రామంలో మంగళవారం రెవెన్యూ సదస్సు నిర్వహించారు. తహసీల్దార్ శ్రీధర్ మాట్లాడుతూ రైతులు తమ భూములకు సంబందించిన సమస్యలను పరిష్కరించుకోవడానికి భూభారతి ధ్వారా ధరఖాస్తులు చేసుకోవాలని సూచిచారు. రైతుల నుంచి 23 ధరఖాస్తులు రాగా వాటిని పరిశీలించి సమస్యను పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

కమ్మర్‌పల్లి: రైతులు తమ భూములకు సంబంధించిన సమస్యలను పరిష్కరించుకునే నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నదని ఈ సదావకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కమ్మర్‌పల్లి మార్కెట్ కమిటీ అధ్యక్షులు పాలెపు నర్సయ్య అన్నారు. మంగళవారం కమ్మర్‌పల్లి మండలం నాగాపూర్ గ్రామంలో రెవెన్యూ సదస్సును మండల తహసీల్దార్ ప్రసాద్‌తో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ కప్పదండి అశోక్, బషీరి అశోక్ ఆర్ శరత్, రెవెన్యూ సిబ్బంది, స్థానిక రైతులు రైతులు పాల్గొన్నారు.

మోర్తాడ్ : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి మూడో విడత రెవెన్యూ సదస్సులను రైతులు తమ సమస్యలను పరిష్కరించుకోవాలని తహసీల్దార్ కృష్ణ అన్నారు. మంగళవారం మండలంలోని వడ్యాట్ గ్రామంలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు. సదస్సులో రైతులు తమ సమస్యలపై దరఖాస్తులు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐలు రంజిత్, ఎంఆర్ఐ నగేష్, సర్వేయార్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

రెంజల్: భూ సమస్యల శాశ్వత పరిష్కారం కోసం ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన భూభారతి చట్టం అమలులో భాగంగా మంగళవారం నుండి రెవెన్యూ సదస్సులు ప్రారంభించినట్లు తహసీల్దార్ శ్రావణ్ కుమార్ అన్నారు. మండలంలోని సాటాపూర్ గ్రామంలో రైతు వేదికలో రెవెన్యూ సదస్సును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూభారతి రెవెన్యూ సదస్సులను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని, ప్రతి గ్రామంలో రైతులకు భూభారతి చట్టంపై అవగాహన కల్పించి, పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు రెవెన్యూ సదస్సులను ఏర్పాటు చేయడం జరిగిందని ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా ఆగస్టు 14వ తేది లోపు భూభారతి కింద వచ్చిన అర్జీలను జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో పరిష్కరించబడతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ రవికుమార్, మాజీ ఎంపీపీ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మొబిన్ ఖాన్, నాయకులు జావీదోద్దీన్, జాదవ్ గణేష్, రాంచందర్ తదితరులున్నారు.

భీమ్‌గల్: భూభారతి ఆర్‌వోఆర్ చట్టం ద్వారా భూసమ స్యలకు పరిష్కారం లభిస్తుందని తహసీల్దార్ మహమ్మద్ షబ్బీర్ అన్నారు. మంగళవారం భీమ్‌గల్‌లో రెవెన్యూ సదస్సులో రైతుల భూసమస్యల అర్జీలను స్వీకరించారు.ఈకార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు స్వామి, నర్సయ్య, లక్ష్మణ్;సర్వసమాజ్ అధ్యక్షుడు నీలంరవి, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

ఆలూర్:భూభారతి చట్టంతో భూసమస్యలకు సత్వరపరిష్కారం లభిస్తుందని ఆర్డీవో రాజాగౌడ్ అన్నారు. మంగళవారం మిర్ధాపల్లిలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో ఆర్డీవో హజరయ్యారు. రైతులు రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకొని తమ సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు. రైతుల దరఖాస్తులను పరిశీలించి సమస్యలను పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రమేష్, ఆర్ఐ అరవింద్, ప్రశాంత్, రేనాబాయ్, శ్రీజ, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

ఆలూర్ రూరల్: ప్రభుత్వం నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకొని భూసమస్యలను పరిష్కరించుకోవాలని తహసీల్దార్ సత్యనారాయణ అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి తహసీల్దార్ సుజాత, రెవెన్యూ అధికారులు దశరత్, వేణు, జలందర్, రత్నాకర్, ధనుంజయ్, ప్రమోద్, స్వాతి, పూజ తదితరులు పాల్గొన్నారు.

నవీపేట: మండలంలోని యంచ, అనంతగిరిలలో మంగళవారం రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. భూభారతి కొత్త చట్టంకు సంబంధించిన రెవెన్యూ సదస్సులో యంచలో 15, అనంతగిరిలో 16దరఖాస్తులను అధికారులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ వెంకట రమణ, నాయబ్ తహసీల్దార్ రంజిత్ కుమార్, దేవిసింగ్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు

వర్ని: భూభారతి కార్యక్రమాన్ని పకడ్బందిగా నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు వర్ని తహసీల్దార్ సాయిలు పేర్కొన్నారు. నిరుపేద రైతుల భూములను అడ్డదారిలో పట్టాలు పొందిన వారిపై కఠిన చర్యలు తీసుకోనున్నట్లు స్పష్టం చేశారు.

20వేల ఇళ్ల నిర్మాణాలే లక్ష్యం

● పాత ఇళ్లకు బిల్లులు ఇచ్చే ప్రసక్తే లేదు : ఎమ్మెల్యే పోచారం



వర్నిలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పోచారం

వర్ని,జూన్3(ఆంధ్రజ్యోతి): బాన్సువాడ నియోజకవర్గంలో రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా 11వేల ఇళ్ల నిర్మాణాలు చేపట్టామని, మరో 9వేల ఇళ్లతో 20వేల ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయడం లక్ష్యంగా పెట్టుకున్నట్లు రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు, ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. మంగళవారం వర్ని మండల కేంద్రంలో నాలుగు మండలాలకు చెందిన 803మంది ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ లబ్దిదారులకు ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సీఎం రేవంత్ రెడ్డి సహకారంతో గూడు లేని నిరుపేదలకు ఇల్లు నిర్మాణం చేపట్టే విధంగా చర్యలు తీసుకున్నామని చెప్పారు. ఇంటి నిర్మాణం కోసం లబ్దిదారులు ఒక్క పైసా కూడా లంచం ఇవ్వరాదని సూచించారు. లబ్దిదారులకు ఉచితంగా ఇసుక సరఫరా చేస్తామని లోడింగ్, రవాణా చార్జీలు మాత్రమే చెల్లించాలని కోరారు. నాలుగు నుంచి ఆరు వందల చదరపు గజాలలో సింగిల్, డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను సొంత స్థలాల్లో నిర్మించుకోవఆలని ఎమ్మెల్యే కోరారు. ఆడబిడ్డల ఆత్మ గౌరవం కాపాడేలా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేపడుతున్నట్లు వెల్లడించారు. ఇల్లు, ఇల్లాలు, తోడు, నీడ కోసం నిర్మించే ఇల్లు నిర్మాణం పూర్తయ్యే వరకు విడతల వారిగా 5లక్షల రూపాయలు లబ్దిదారుల ఖాతాల్లో జమ చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. పాత ఇళ్లకు బిల్లులు వచ్చే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. లబ్దిదారులు తక్షణమే ఇళ్ల నిర్మాణాలు చేపట్టాలని కోరారు. రెండో విడత అర్హులకు ఇళ్లను మంజూరు చేస్తామని, ప్రస్తుతం ఇల్లు కట్టాలని ఉంటే వారు జాబితాలో పేరు లేకుంటే నేరుగా గ్రామ కార్యదర్శి దృష్టికి తీసుకెళ్తే వారికి ఇందిరమ్మ ఇల్లు నిర్మాణ పత్రం జారీ చేస్తామని భరోసా ఇచ్చారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజు, మైనారిటీ నాయకుడు భారీ,మార్కెట్ కమిటీ చైర్మన్ సురేష్, వైస్ చైర్మన్ గోపాల్,విండో చైర్మన్ సాయిబాబా,నేమాని వీర్రాజు, హరిదాసు, వర్ని, రుద్రూరు,మోస్రా, చందూర్ మండలాల అధికారులు,నాయకులు పాల్గొన్నారు.

నారాయణపేట్‌లో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేస్తున్న తహసీల్దార్ కిరణ్మయి

జక్రాన్‌పల్లి ,జూన్ 3(ఆంధ్రజ్యోతి): మండలంలోని నారాయణపేట్ గ్రామానికి చెందిన 11 మందికి మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను తహసీల్దార్ కిరణ్మయి మంగళవారం పంపిణీ చేశారు. గ్రామానికి చెందిన మీనాకు రూ. 60వేలు, గంగవ్వకు రూ. 14500, వైష్ణవికి 11500 లు, లక్ష్మీకి 20వేలు, రాజేశ్వర్‌కు 8వేలు, సీహెచ్ లక్ష్మీకి 8వేలు, సాయమ్మకు 15వేలు, ఎస్ లక్ష్మీకి 8500లు, బుచ్చమ్మకు 60వేలు, బి. లక్ష్మీకి 49వేలు, కే. మల్లేష్‌కు 51వేల రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఆమె అందజే శారు. ఈ సందర్భంగా సీఎంఆర్ చెక్కులను మంజూరు చేయించిన నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిన్నారెడ్డి, ప్రధాన కార్యదర్శి వసంత్‌రావు, గ్రామ శాఖ అధ్యక్షుడు సోమరాజేందర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు గడ్డం సాయిరెడ్డి, కే. జీవన్‌రెడ్డి, రాజేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

సిరికొండ:అనారోగ్యానికి గురైన పేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన ఆర్థిక సహాయం చెక్కులను బాధిత కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ నాయకులు మంగళ వారం పంపిణీ చేశారు.సిరికొండ మండలంలోని మూషీర్‌నగర్,కొండపూర్,గడ్డమీది తండా, జగదాంబ తండాల్లో బాధితులకు చెక్కులను అందజేశారు.ఈకార్యక్ర మంలో గజన్‌లాల్,రమేష్,రవీ, శ్రీధర్,చంద్రాగౌడ్, బుచ్చన్న, కిషోర్‌గౌడ్, జగన్, గౌసొ ద్దీన్, ప్రవీణ్‌నాయక్, బల్‌రాం,కిషన్ గణేష్ తదితరులు పాల్గొన్నారు.

వేల్పూర్: వేల్పూర్ మండలం పచ్చల నడ్కుడ గ్రామంలో సీఎంఆర్ఎఫ్ చెక్కులను మంగళవారం కాంగ్రెస్ నాయకులు లబ్ధిదారులకు అందజేశారు. ఈ చెక్కుల మంజూరుకు కృషి చేసిన రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ అన్వేష్‌రెడ్డి, బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి సునీల్ కుమార్‌లకు లబ్ధిదారులు, కాంగ్రెస్ నాయులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షుడు గుడాల మోహన్, జిల్లా కిసాన్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు టక్కరి గంగాధర్, నాయకులు గట్టువతల నర్సయ్య, భూమన్న, చక్రపాణి, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

ఈద్గాను సందర్శించిన మున్సిపల్ అధికారులు



ఈద్గాను సందర్శిస్తున్న మున్సిపల్ కమిషనర్

బోధన్‌రూరల్,జూన్3(ఆంధ్రజ్యోతి): బోధన్ పట్టణంలోని ఈద్గాను మంగళవారం మున్సిపల్ కమిషనర్‌తో పాటు మైనారిటీ నాయకులు సందర్శించారు. ఈ సందర్భంగా రానున్న బక్రీద్ పండుగకు ఈద్గాలో ప్రత్యేక నమాజ్ కోసం అన్ని ఏర్పాట్లను చేపడతామన్నారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా పండుగ రోజు ఈద్గా ప్రాంతంలో నమాజ్, ప్రత్యేక ప్రార్థనల కోసం ఏర్పాట్లు చేస్తామన్నారు. ఈద్గా పరిసరా ప్రాంతాన్ని ఆయన పరిశీలించారు. ఆయన వెంట తహసీల్దార్ విఠల్, మున్సిపల్ డీఈ యోగేష్, ఎంఐఎం పట్టణ అధ్యక్షులు మీర్ ఇలియాజ్ అలీలతో పాటు ఎంఐఎం, మైనారిటీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అర్గుల్‌లో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

జక్రాన్‌పల్లి,జూన్ 3(ఆంధ్రజ్యోతి):మండలంలోని అర్గుల్‌లోని మైత్రి గార్డెన్‌లో మంగళవారం 2000- 2001 విద్యా సంవత్సరానికి చెందిన పదవ తరగతి విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. 25 ఏళ్ల అనంతరం కలుసుకున్నా విద్యార్థులు యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. తమకు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులు భాస్కర్‌రెడ్డి, మధుసుదన్, సంతోష్‌రెడ్డి, గులాబ్ నబీఅజాద్, కే. మధుసుదన్‌లను సన్మానించారు. అనంతరం విద్యార్థులు ఆనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకొని ఉత్సహంగా గడిపారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు గడ్డం చిన్నారెడ్డి, రాము, సురేందర్, ప్రదీప్‌రెడ్డి, రవి, జనార్ధన్, సాయిలు, శివ, రుషిలాల్, పద్మ, గీతా, సుజాత, స్వప్న, శారద, రోజా, సంధ్యరాణి, నాగమణి, వరలక్ష్మీ, తదితరులు పాల్గొన్నారు.

పారిశుధ్య పనుల పరిశీలన



పారిశుధ్య పనులను పరిశీలిస్తున్న కమిషనర్

ఆర్మూర్ టౌన్, జూన్ 3 (ఆంధ్రజ్యోతి): మున్సిపల్ పరిధిలోని మామిడిపల్లిలో పారిశుధ్య పనులను మంగళవారం మున్సిపల్ కమీషనర్ రాజు పరిశీలించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 100 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా 23, 25వ వార్డులలో పారిశుధ్య కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమీషనర్ మాట్లాడుతూ వ్యర్థ పదార్థాలను డ్రైనేజీలలో పారివేయకుండా మున్సిపల్ ట్రాక్టర్‌కు అందజేయాలని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో సానిటరి ఇన్‌స్పెక్టర్ గజానంద్, పర్యావరణ ఇంజనీర్ పూర్ణమౌళి, కాంగ్రెస్ నాయకులు భూపేందర్, వార్డు ఆఫీసర్ పృథ్వీరాజ్, సారిటరీ జవాన్లు గోపి,పాల్గొన్నారు.

చెరువులో జారి పడి యువకుడి దుర్మరణం

కోటగిరి,జూన్3(ఆంధ్రజ్యోతి): పోతంగల్ మండల కేంద్రానికి చెందిన జెట్టి గోపాల్ (21)అనే వ్యక్తి చెరువులో పడి మృతి చెందినట్లు కోటగిరి ఎస్సై సునీల్ తెలిపారు. మూడు రోజుల క్రితం గోపాల్ ఇంటి నుంచి పోతంగల్ చెరువు వద్దకు వెళ్లాడు. చెరువులో ప్రమాదవశాత్తు జారిపడి మృతి చెందాడు. మంగళవారం ఉదయం చెరువులో మృతదేహం బయట పడడంతో స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం అందించారు. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహన్ని వెలికి తీసి మృతుడు జెట్టి గోపాల్‌గా గుర్తించారు. మృతుడి అక్క సురేఖ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



నడ్పి గంగాధర్ (ఫైల్)

మాక్లూర్, జూన్ 3 (ఆంధ్రజ్యోతి): మాక్లూర్ పోలీస్ స్టేషన్‌పరిధిలోని ముల్లంగి గ్రామ శివారులో మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో నడ్పి గంగా దర్ (62) అనే వ్యక్తి మృతిచెందినట్లు గ్రామస్థులు తెలిపారు. మృతుడు గంగాధర్ మాదాపూర్ నుంచి ద్విచక్ర వాహనంపైస్వగ్రామానికి వస్తుండగా ఎదురుగా వస్తున్న ఇసుక ట్రాక్టర్ అతివేగంగా వచ్చి ఢీకొట్టింది. దీంతో గంగాధర్ అక్కడిక్కడే మృతిచెందాడు. మృతుని కుమారుడు రాజుపోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిసింది.

విజయ్ కాలేజీ విద్యార్థినికి ప్రతిభ పురస్కారం

మాక్లూర్, జూన్ 3 (ఆంధ్రజ్యోతి): మాక్లూర్ మండలం దాస్‌నగర్‌లోని విజయ్ కాలేజీ ఆఫ్ ఫార్మసి విద్యార్థిని బొబ్బిలి శరణ్య ప్రతిభ పురస్కారం పొందారు. జేఎన్‌టీయు ఫార్మసి కాలేజీల్లోని విద్యార్థులలో బెస్ట్ అవుట్ గోయింగ్ విద్యార్థినిగా గోల్డ్ మెడల్ సాధించడంతో రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవవర్మ చేతులు మీదుగా పురస్కారం అందుకున్నారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ డైరెక్టర్ వెంకటేశ్వర్లు, కిసాన్ కుమార్‌రెడ్డి, వైస్ చాన్స్‌లర్ డాక్టర్ విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

దొండ తీగలను కోసిన గుర్తు తెలియని వ్యక్తులు

నవీపేట,జూన్3(ఆంధ్రజ్యోతి): మండలంలోని మోకన్‌పల్లి పంచాయతీ పరిధిలోని సలీంఫారంలో సోమవారం రాత్రి గ్రామానికి చెందిన ఒక రైతుకు చెందిన దొండ తీగలను గుర్తు తెలియని వ్యక్తులు కోసి వేశారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన ఒక రైతు ఎకర విస్తీర్ణంలో దొండపంటను సాగు చేస్తున్నారు. సోమవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు తోటలోకి వెళ్లి సుమారు 10గుంటల విస్తీర్ణంలో ఉన్న దొండ తీగలను కోసివేశారు. ఈ విషయంపై మంగళవారం సాయంత్రం పోలీసులు గ్రామానికి వెళ్లి విచారణ జరిపారు.ఈ విషయంపై ఏఎస్ఐ మోహన్‌రెడ్డిని వివరణ కోరగా.. తమకు ఎటువంటి ఫిర్యాదు అందలేదని అన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమిపూజ

బోధన్‌రూరల్,జూన్3(ఆంధ్రజ్యోతి): అర్హులైన ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారులు ఇందిరమ్మ ఇళ్లను సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పాషా మొయినోద్దీన్ అన్నారు. మంగళవారం బోధన్ పట్టణంలోని శర్బత్ కెనాల్ తదితర వార్డులలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పర్యటించారు. ఈసందర్భంగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమిపూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా పట్టణ అధ్యక్షులు మాట్లాడుతూ ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీలను అమలు చేస్తుందన్నారు. గత పది సంవత్సరాలుగా బీఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క ఇంటిని సైతం అందించలేదన్నారు. పేద వారి సొంటింటి కలను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేరుస్తుందన్నారు. అనంతరం సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్దిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు శరత్ రెడ్డి, దాము, హరికాంత్ చారి, కపడే కలీంలతో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారులు తదితరులఉ పాల్గొన్నారు.

జక్రాన్‌పల్లి: జక్రాన్‌పల్లి మండల కేంద్రంలో మంగళవారం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి అధికారులు ముగ్గుపోసి భూమిపూజ చేశారు. ఇందిరమ్మ ఇండ్లుమంజూరైన లబ్ధిదారులు వెంటనే పనులను ప్రారంభించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి గంగాధర్, ఇందిరమ్మ ఇళ్ల కమిటీ సభ్యులుకాటిపల్లి నర్సారెడ్డి,వినోద్,వసంత్‌రావు, తిరుపతి పాల్గొన్నారు.

వేల్పూర్: వేల్పూర్ మండలం జాన్కంపేట్ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను ఎంపీవో సాయిలు, కాంగ్రెస్ నాయకులు లబ్ధిదారులకు అందజేశారు. ఇండ్లు మంజూరైన లబ్ధిదారులు నిర్మాణ పనులు ప్రారంభించి త్వరగా పూర్తి చేసుకోవాలని లబ్ధిదారులకు వారు సూచించారు. ఇండ్లు మంజూరు చేసిన సీఎం రేవంత్‌రెడ్డికి, బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి ముత్యాల సునీల్‌కుమార్, రాష్ట్ర విత్తనాభివృద్ధి చైర్మన్ అన్వేష్‌రెడ్డిలకు లబ్ధిదారులు, కాంగ్రెస్ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బాల్కొండ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రంగు అనీల్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు జేమ్స్ గంగారెడ్డి, జీజీ రెడ్డి, సౌడ శ్రీనివాస్, వినోద్, ప్రభాకర్, పద్మరావ్, సి. నర్సయ్య, సౌడ నర్సయ్య, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

డిచ్‌పల్లి: డిచ్‌పల్లి మండలంలోని కమలాపూర్ గ్రామంలో మంగళవారం 37 మంది లబ్దిదారులకు నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి మంజూరు చేసిన ఇందిరమ్మ ఇళ్ల ప్రసిడింగ్‌లను బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పొలసాని శ్రీనివాస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు లబ్ధిదారులకు అందజేశారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులందరూ సకాలంలో నిర్మించుకొని కాంగ్రెస్ ప్రభుత్వానికి అండగా నిలవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ ప్రతినిధులు పెద్దోళ్ల శ్రీనివాస్, న్యాసరాజేశ్వర్, గోపాల్, ఆశరెడ్డి, రాజేందర్, సాయిబాబా, నడిపి పోశన్న, అనీల్, తదితరులు పాల్గొన్నారు.

సిరికొండ: జగదాండ గ్రామంలో ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి పంచాయతీ కార్యదర్శి శ్రీధర్‌తో కలిసి కాంగ్రెస్ పార్టీ నాయకులు మంగళవారం మార్కౌటింగ్ చేసి ముగ్గు పోయించారు.నిజామాబాద్ రూరల్ శాసన సభ్యులు డాక్టర్ రేకుపల్లి భూపతిరెడ్డి ఆదేశాలతో యువజన కాంగ్రెస్ జిల్లా నాయకులు నరేష్ సహకారంతో ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులకు మంజూరు పత్రాలను అందజేసి నిర్మాణానికి ముగ్గు పోయించి పనులు ప్రారంబానికి భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రవి నాయక్,పార్టీ నాయకులు ప్రవీణ్‌నాయక్, బల్‌రాం నాయక్, గోపాల్,భూపతి,లాల్సింగ్,గంగాదర్,గణేష్,పంచాయతీ కార్యదర్శి శ్రీదర్ తదితరులు పాల్గొన్నారు.



జగదాంబ తండాలో ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి భూమిపూజ దృశ్యం

రైతులకు విత్తనాల పంపిణీ



కోటగిరిలో వరి విత్తనాలను పంపిణీ చేస్తున్న దృశ్యం

మాక్లూర్, జూన్ 3 (ఆంధ్రజ్యోతి): మండలంలోని రెవెన్యూ గ్రామాల్లో మంగళవారం రుద్రూర్ ప్రాంతీయ పరిశోధన కేంద్రం ద్వారా పెసర్లు వరి విత్తనాలను పంపిణీ చేశారు. ఆర్‌డీఆర్ 1200 వెరైటీ రకం 10 కేజీ ల వడ్ల బస్తాతో పాటు ఎంజీజీ 347 పెసర్లు 3 కేజీల బస్తాలను అందజేశారు. మండలంలోని 21 రెవెన్యూ గ్రామా లలో 42 వడ్ల బస్తాలతో పాటు 21 పెసర్లను పంపిణీ చేశారు. రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయశాఖ అధికారి పద్మ కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయశాఖ సిబ్బందితో పాటు రైతులు పాల్గొన్నారు.

వేల్పూర్: వేల్పూర్ రైతు వేదిక వద్ద ప్రొఫెసర్ జయశంకర్, తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయ సహకారంతో నాణ్యమైన వరి, పెసర విత్తనాలను మంగళవారం రైతులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ గడ్డం నర్సారెడ్డి, మండల వ్యవసాయాధికారిణి శృతి, వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాల రుద్రూర్ అసిస్టెంట్ ప్రొఫెసర్ జయప్రకాశ్, ఏఎంసీ డైరెక్టర్ బొంబాయి గంగాధర్, ఏఈవోలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

జక్రాన్‌పల్లి: పంటల సాగులో వ్యవసాయ శాస్త్రవేత్తలు ఇచ్చిన సూచనలు, సలహాలు పాటిస్తే పంట దిగుబడిని సాధించవచ్చని ప్రాంతీయ చెరుకు, వరి పరిశోధన స్థానం అధిపతి టి. అంజయ్య అన్నారు. మంగళవారం జక్రాన్‌పల్లిలో నాణ్యమైన విత్తనం రైతులకు నేస్తం కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కోటపాటి నర్సింహా నాయుడు, ఏవో దేవిక, శాస్త్రవేత్తరాకేష్, ఏఈవోలు, రైతులు పాల్గొన్నారు.

నవీపేట: మండలంలోని జన్నేపల్లిలో మంగళవారం రైతులకు విత్తనాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ ఏఎంసీ వైస్ చైర్మన్ రాంచందర్, శ్రీనివాస్ గౌడ్, రాజేందర్ గౌడ్, సంజీవ రావు, బాల్‌రాజ్ గౌడ్, చామంతి రాజు, పాల్గొన్నారు.

నిజామాబాద్ రూరల్: నాణ్యమైన విత్తనం రైతులకు నేస్తం అనే కార్యక్రమంలో భాగంగా ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయానికి అనుబంధ సంస్థ అయిన ప్రాంతీయ చెరకు పరిశోధన కేంద్రం రుద్రూర్ ద్వారా మంగళవారం నిజామాబాద్ రూరల్ మండలంలోని గుండారం గ్రామంలో రైతులకు విత్తనాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికా రులు హీర, విజయ్, రాకేష్, స్వాతి, జ్ఞానేశ్వర్, వసంతలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

కోటగిరి: ప్రతి గ్రామం విత్తన స్వయం సమృద్ధి సాధించడమే ప్రభుత్వ లక్ష్యంగా నాణ్యమైన విత్తనం-రైతన్నకు నేస్తం అనే వినూత్న కార్యక్రమాన్ని తలపెట్టినట్లు ప్రాంతీయ వరి పరిశోధన కేంద్రం శాస్త్రవేత్త ఫిర్దోస్ సహనా వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి రాజు, ఏఎంసీ చైర్మన్ హన్మంతు, నాయకులు మనోహర్, సలీం, ఏఈవోలు గౌస్, సతీష్, సందీప్ పాల్గొన్నారు.

మోర్తాడ్: మండల కేంద్రంలో మంగళవారం తెలంగాణ ప్రభుత్వం వ్యవసాయ శాఖ, ప్రొఫెసర్ జయశంకర్, వ్యవసాయ యూనివర్సిటీ ఆధ్వర్యంలో మండలంలోని అన్ని గ్రామాలకు మూల విత్తనాలను రుద్రూర్ శాస్త్రవేత్త జయప్రకాష్, మండల వ్యవసాయాధికారి సతీష్‌కుమార్ పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో ఏఈవో శ్రీలత, రంజిత్, మహేష్, లక్‌పతి, రైతులు మహిపాల్, సంతోష్, భూమన్న మరియు వ్యవసాయాధికారి హరీష్‌కుమార్, శాస్త్రవేత్త జయప్రకాష్, వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

ఆలూర్ :ఆలూర్ మండలం దేగాంలో మంగళ వారం రైతులకు సబ్సిడి విత్తనాలను ఏవో రాంబాబు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఈవోలు వసుధాం, రమ్య, ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్ దేగాం ప్రమోద్, మాజీ ఎంపీటీసీ మణిదీపిక , యాదగిరి, రైతులు పాల్గొన్నారు.



మధ్యలో నిలిచిపోయిన రామారెడ్డి ఆరోగ్య ఉప సబ్ సెంటర్ నిర్మాణ పనులు

అసంపూర్తిగా అభివృద్ధి పనులు

● నిలిచిన భవన నిర్మాణాలు ● పట్టించుకోని సంబంధిత అధికారులు

రామారెడ్డి, జూన్ 3 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులు ప్రజాప్రతి నిధులు, అధికారుల నిర్లక్ష్యంతో ముందుకు సాగడం లేదు. పల్లె ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలనే ఉద్దేశ్యంతో గత ప్రభుత్వం పల్లె దవాఖాన పేరిట భవన నిర్మాణాలు చేపట్టింది. రామారెడ్డి సెక్షన్‌లో మూడు దవాఖానాల ఏర్పాటుకు నిర్మాణ పనులు ప్రారంభించారు. ఒక్కో దవాఖానాకు 20లక్షల రూపాయల నిధులు కేటాయించారు. అయితే ఇప్పటి వరకు చేసిన పనులకు బిల్లులు రాలేవని దీంతో ప్రస్తుతం పనులను ఆపేస్తున్నామని కాంట్రాక్టర్లు పేర్కొంటున్నారు. రామారెడ్డి మండలంలో ఐదు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు మంజూరు కాగా ఇదివరకు చేసిన పనులకు బిల్లులు రాకపోవడంతో మధ్యలో నిలిపివేశారు. రామారెడ్డి మండల కేంద్రంలో ఒకటి, ఇసన్న పల్లి గ్రామంలో ఒకటి, పోసానిపేట్ గ్రామంలో ఒకటి చొప్పున పనులు ప్రారంభించి నిర్మాణాలను మధ్యలో ఆపేయడం పట్ల ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకొని త్వరగా పనులు పూర్తిచేసి ప్రజా సంక్షేమానికి కృషి చేయాలని ప్రజలు కోరుతున్నారు.


పోసానిపేట్‌లో నిలిచిన ఆరోగ్య ఉప కేంద్రం పనులు

చిరుజల్లులకే చిత్తడి చిత్తడి!

» అసంపూర్తిగా కోనాపూర్-భూషన్ పేట్ రహదారి
» బురదలో కూరుకుపోతున్న వాహనాలు
» రాకపోకలకు ఇక్కట్లు పడుతున్న గ్రామస్థులు
» పట్టించుకోని అధికారులు, ప్రజాప్రతినిధులు


కోనాపూర్ ప్రధాన రహదారి ఇలా..




గ్రామ శివారులోని రహదారిపై బురదలో ఇరుక్కున్న వాహనం

కమ్మర్‌పల్లి, జూన్ 3 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పలు రహదారులు చిరుజల్లులకే చిత్తడిగా మారుతున్నాయి. బురదమయంగా మారుతున్న రోడ్లపై రాకపోకలకు ఇక్కట్లు తప్పడం లేదు. వాహనాలు బురదలో కురుకుపోయి ప్రయాణికులకు అవస్థలు తప్పడం లేదు. కాలినడకన వెళ్లేవారికి సైతం ఇబ్బందులు తప్పడం లేదు. మండలంలోని కోనాపూర్ నుంచి జగిత్యాల జిల్లా కథలాపూర్ మండలం భూషన్ రావుపేట్ గ్రామాలను కలిపే ప్రధాన రహదారి పనులు అసంపూర్తిగా మిగిలిపోవడంతో రెండు గ్రామాల ప్రజలు, వాహనాదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కోరుట్ల, ఖతలాపూర్, భూషన్ రావుపేట్‌తోపాటు చివరకు పంట పొలాలకు వెళ్లాలన్నా ఇక్కట్లు తప్పడం లేదు. అలాగే మండంలోని నర్సాపూర్ గ్రామం నుంచి వయా ఇనాయత్ నగర్, కోనాపూర్ గ్రామం వరకు బీటీ రోడ్డు మరమ్మతుల నిమిత్తం నాన్ ప్లానింగ్ పథకంలో 3 కోట్ల 16 లక్షల రూపాయలు, నర్సాపూర్ గ్రామం నుంచి వయా ఇనాయత్ నగర్, కోనాపూర్ గ్రామం మీదుగా జగిత్యాల జిల్లా భూషన్ రావుపేట్ గ్రామం వరకు డబుల్ రోడ్డు నిమిత్తం ఎస్సీ ఎస్డీఎఫ్ నిధుల నుంచి 65 కోట్ల 20 లక్షల రూపాయలను అప్పటి రోడ్లు భవనాలశాఖ మంత్రి, పస్తుత బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి నిధులు మంజూరి చేయించారు. 2023 జులై 13లో నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేశారు. అయితే సదరు కాంట్రాక్టర్ గ్రామానికి రెండు వైపులా రోడ్డును చదును చేసి మధ్యలో కంకరపోసి వదిలేశాడు. బీటీ నిర్మాణ పనులకు కొంత జాప్యం జరగడంతోపాటు అప్పుడే ఎన్నికలు రావడం.. ప్రభుత్వం మారడంతో పనులు మరుగునపడ్డాయి. దీంతో చిన్నపాటి వర్షాలకు సైతం ఈ రహదారి బురదమయంగా మారి రాకపోకలకు తీవ్ర ఆటంకంగా మారుతోంది. కోనాపూర్ గ్రామస్థులు ప్రతి పనికి కథలాపూర్, కోరుట్ల గ్రామాలకు తరచూ వెళ్తుంటారు. అయితే రోడ్డు బాగాలేక ఇబ్బందులు ఎదుర్కొంటు న్నా మని స్థానికులు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి మిగిలిన రోడ్డు పనులను త్వరగా పూర్తిచేయించాలని కోరుతున్నారు.

రేషన్ పంపిణీకి సర్వర్ సమస్య

» ఈ నెల నుంచి మూడు నెలల రేషన్ ఒకేసారి
» రేషన్ షాపులకు పరుగులు తీస్తున్న లబ్ధిదారులు
» నూతన సాఫ్ట్‌వేర్‌పై రేషన్ డీలర్లకు అవగాహన కరువు
» తరచూ సర్వర్ మొరాయించడంతో బియ్యం పంపిణీలో ఆలస్యం
» రేషన్ షాపుల వద్ద లబ్ధిదారులకు తప్పని పడిగాపులు



పెద్ద కొడప్‌గల్, జూన్ 3 (ఆంధ్రజ్యోతి): మండలంలో రేషన్ పంపిణీకి సర్వర్ సమస్య ఎదురవుతోంది. గతంలో నెలకు ఒక సారి రేషన్ బియ్యాన్ని అందజేసే పౌరసరఫర శాఖ అధికారులు.. వర్షకాలం ప్రజలకు ఇబ్బందులు తలెత్తుతాయనే ఉద్దేశ్యంతో ఈ నెల నుంచి మూడు నెలల రేషన్ ఒకేసారి ఇవ్వాలనే నిర్ణయించారు. దీంతో వినియోగదారులకు జూన్, జూలై, ఆగష్టు నెలలకు సంబంధించి రేషన్ అందజేస్తున్నారు. దీంతో లబ్ధిదారులు మూడు నెలల బియ్యం కోసం రేషన్ దుకాణాలకు పరుగులు తీస్తున్నారు. అయితే గతంలో రేషన్ డీలర్లు బియ్యం పంపిణీకి ఒక రకమైన యాప్‌ను వాడేవారు. ప్రస్తుతం మూడు నెలలకు సంబంధించిన రేషన్ పంపిణీకి ప్రస్తుతం పౌరసరఫరాల శాఖ అధికారులు కొత్తసాఫ్ట్‌వేర్‌ను అందుబాటులోకి తీసుకవచ్చారు. దీంతో ఈ సాఫ్ట్‌వేర్‌పై డీలర్లకు ఇంక అవగాహన రాకపోవడం, సర్వర్ సరిగా పనిచేయకపోవడంతో ఒక్కో వినియోగదారుడు బియ్యం తీసుకోవడానికి 15 నిమిషాల నుంచి 20 నిమిషాల సమయం పడుతోంది. గతంలో ఒక్కో వినియోగదారుడు బియ్యం తీసుకోవడానికి 2 నిమిషాల లోపు సమయం పడుతుంటే ప్రస్తుతం 20 నిమిషాల సమయం పడుతుండటంతో ఆలస్యం జరుగుతోంది. అంతేగాక మూడు నెలలకు సంబంధించిన రేషన్ తీసుకోవడానికి లబ్ధిదారులు 6 సార్లు వేలిముద్రలు పెట్టాల్సి రావడంతో ఆలస్యానికి మరింత కారణమవుతుందని తెలుస్తోంది. ఈ రేషన్ బియ్యంలో కేంద్రం నెలకు 5 కిలోలు, రాష్ట్ర ప్రభుత్వం 1కిలో చొప్పున బియ్యం అందజేస్తుంది. దీంతో ఒక లబ్ధిదారుడు 6 సార్లు వేలిముద్రలు వేయాల్సి ఉంటుంది. అంతేగాక గతంలో వేలిముద్రలు రాకుంటే కుటుంబ సభ్యుల్లో ఎవరికో ఒకరికి ఓటీపీ వస్తే దానిని చెప్తే రేషన్ అందించేవారు. ప్రస్తుతం కొత్త సాఫ్ట్‌వేర్‌లో ఓటీపీని తొలగించడంతో బయోమెట్రిక్ రానివారికి ఇబ్బందులు ఎదురవుతున్నాయి. అంతేగాకుండా బియ్యం తూకం వేసిన తర్వాత వేయింగ్ మిషన్‌కు బ్లూటూత్ సమస్య ఉండటంతో మరింత ఆలస్యం జరుగుతోందని డీలర్లు వాపోతున్నారు. వేలిముద్రలు 6 సార్లు వేయడంతో పాటు, బియ్యం కూడా రాష్ట్ర ప్రభుత్వం కిలో ఇచ్చే కిలో చొప్పున 3 సార్లు తూకం వేయడం, కేంద్ర ప్రభుత్వం ఇచ్చే బియ్యం 5 కిలోలు మూడు సార్లు తూకం వేయడం ఇలా 6 సార్లు తూకం వేయడంతో మరింత సమయం పడుతోంది. దీంతో సర్వర్ సమస్యతో పాటు ఇతర సమస్యలు తలెత్తడంతో బియ్యం పంపిణీలో జాప్యం జరుగుతోందని రేషన్ డీలర్లు వాపోతున్నారు. ఈ పక్రియ సజావుగా సాగాలంటే వేయింగ్ మిషన్‌కు బ్లూటూత్ తొలగించాలని డీలర్లు తమ అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.



పిచ్చిమొక్కలతో వెల్లుట్ల క్రీడా ప్రాంగణం

నిరుపయోగంగా క్రీడా ప్రాంగణాలు

● పట్టించుకోని అధికారులు



కళ్యాణి గ్రామంలోని క్రీడా ప్రాంగణం ఇలా..

ఎల్లారెడ్డిరూరల్, జూన్ 3(ఆంధ్రజ్యోతి): గ్రామీణ ప్రాంతాలలో క్రీడాకారులను ప్రోత్సహించి ఉత్తమ క్రీడాకారులుగా తీర్చిదిద్దడానికి గత ప్రభుత్వ హయాంలో ప్రతి గ్రామంలో వేల రూపాయల నిధులు కేటాయించి క్రీడాప్రాంగణాలను ఏర్పాటు చేశారు. క్రీడా పరికరాలను కూడా గ్రామపంచాయతీలకు అందించారు. అయితే ప్రస్తుత ప్రభుత్వంలో గ్రామీణ క్రీడాకారులకు ప్రోత్సాహం కరువైంది. కనీసం క్రీడాప్రాంగణాలను వినియోగంలోకి తేవడంలో పూర్తిగా అధికారులు విఫలమవుతున్నారు. అత్యధిక గ్రామాలలో క్రీడా ప్రాంగణాలు బోర్డులకే పరిమితం అవుతున్నాయి. క్రీడాప్రాంగణాల్లో పిచ్చిమొక్కలు, గడ్డి పెరిగి నిరుపయోగంగా మారాయి. ఎల్లారెడ్డి మండల పరిధిలోని వెల్లుట్ల, వెంకటపూర్, అజామాబాద్, తిమ్మరెడ్డి, కళ్యాణి, అన్నసాగర్ తదితర గ్రామాలలో క్రీడా మైదనాలు నిరుపయోగంగా మారాయి. అయా గ్రామాలలో క్రీడాప్రాంగణాన్ని చెత్త చెదారం, పిచ్చిమొక్కలు, గడ్డితో నిండిపోయాయి. పిల్లలు, యువకులు ఆటలాడుకోవడానికి ప్రభుత్వం ఏర్పాటు చేసిన క్రీడాప్రాంగణాలు అనువుగా లేకపోవడంతో గ్రామసమీపంలోని ఖాళీగా ఉన్న పంట పొలాల్లో పిల్లలు ఆటలాడుతున్నారు. గ్రామ విస్తీర్ణాన్ని బట్టి అధికారులు ఖోఖో, కబడ్డీ, వాలీబాల్, ఫుట్‌బాల్, షటిల్ వంటి క్రీడా సామగ్రి ఆయా గ్రామాలకు పంపిణీ చేశారు. కొన్ని చోట్ల ఖోఖో పోల్స్ ఏర్పాటు చేసి వదిలేశారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి క్రీడాకారులను ప్రోత్సహించే విధంగా మైదానాలను ఏర్పాటు చేయాలని పలువురు క్రీడాకారులు కోరుతున్నారు.

ఘనంగా బోనాలు



లింగంపేట, జూన్ 3 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో మంగళవారం భూలక్ష్మమ్మ, ఎలిమె లక్ష్మమ్మలకు మున్నూరు కాపులు ఘనంగా బోనాలను సమర్పించారు. మహిళలు శోభాయాత్రగా భూలక్ష్మమ్మ ఆలయం వరకు వెళ్లి ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేసి అమ్మవార్లకు బోనాలు సమర్పించారు. వర్షాలు సమృద్ధిగా కురసి, పాడి పంటలు, పిల్ల పాపలతో గ్రామాన్ని చల్లగా చూడాలని అమ్మవార్లను మొక్కుకున్నారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు చందుతోపాటు మున్నూరు కాపులు, భక్తులు పాల్గొన్నారు. అలాగే మెంగారంలో దుర్గమ్మకు బోనాలు తీశారు.



పాల్కంపేటలో ఎడ్లబండ్ల ప్రదక్షిణ

లింగంపేట, జూన్ 3 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పొల్కంపేటలో మంగళవారం రేణుకా ఎల్లమ్మకు, సీరియాల గౌరమ్మ ఆలయాల వద్ద ఎడ్ల బండ్ల ప్రదక్షిణ నిర్వహించారు. ఏటా వర్షాకాలం ఆరంభంలో గ్రామ దేవతలకు ఉత్సవాలు నిర్వహించి పూజలు చేస్తారు. అందులో భాగంగా వారం రోజులు పాటు ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు గ్రామస్థులు తెలిపారు. ప్రతీ కుల సంఘం నుంచి ఒక ఎడ్ల బండి చొప్పున బండ్ల ప్రదక్షిణను నిర్వహించి, భక్తులు ప్రత్యేక పూజలు చేశారు.


ముప్కాల్‌లో వెలగని సెంట్రల్ లైటింగ్



మండల కేంద్రంలో నిర్వహిస్తున్న వారసంత

అలంకార ప్రాయంగా సెంట్రల్ లైటింగ్

» నిర్వహణ లోపంతో వెలగని వీధి దీపాలు
» చీకట్లోనే వార సంత నిర్వహణ
» ఇక్కట్లు పడుతున్న వ్యాపారులు
» పట్టించుకోని అధికారులు

ముప్కాల్, జూన్ 3 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో రోడ్లు వెడల్పు చేసి మిరుమిట్లు గొలిపే విధంగా ఏర్పాటు చేసిన సెంట్రల్ లైటింగ్ అలంకార ప్రాయంగా దర్శన మిస్తోంది. నిర్వహణ లోపంతో లైట్లు వెలగక చీకట్లోనే ప్రజలు రాకపోకలు సాగిస్తున్నారు. గత ప్రభుత్వ హయాంలో జాతీయ రహదారి నుంచి దూలగుట్ట వరకు రోడ్డు వెడల్పు, సెంట్రల్ లైటింగ్ కోసం అప్పటి రోడ్డు భవనాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి ప్రభుత్వం నుంచి రూ.5కోట్లు మంజూరు చేయించి పనులను ప్రారంభించారు. పట్టణ రోడ్లను తలపించే విధంగా పనులను చేపట్టారు. సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేసి రోడ్డు మధ్యలో పచ్చదనం కోసం మొక్కలను నాటారు. అయితే బస్టాండ్ ప్రాంతంతో పాటు మరికొన్ని చోట్ల సెంట్రల్ లైటింగ్ వెలుగులు కాన రావడం లేదు. నిత్యం రద్దీగా ఉండే బస్టాండ్ ప్రాంతంలో వీధి దీపాలు లేక రాత్రివేళ ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

వారం సంతలో ఇబ్బందులు

మండల కేంద్రంలోని బస్టాండ్ సమీపంలో ప్రతి మంగళవారం వారసంత నిర్వహిస్తుంటారు. వివిధ మండలాల నుంచి వ్యాపారులు వచ్చి తమ దుకాణాలు ఏర్పాటు చేసుకుంటారు. పరిసర గ్రామాల నుంచి సరుకుల కొనుగోలుకు ప్రజలు అధిక సంఖ్యలో వస్తుంటారు. వారికి రాత్రి సమయంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. అంతేకాకుండా ముప్కాల్‌లో వాణిజ్యపరంగా వ్యాపారాలు జోరుగా సాగుతుంటాయి. వీటికోసం వచ్చే ప్రజలు ఇతర గ్రామాల వారికి రాత్రి సమయంలో ఇబ్బందులు తప్పడం లేదు. ప్రభుత్వం నిర్దేశించుకున్న లక్ష్యం నెరవేరకపోవడంతో ప్రజలు అసౌకర్యానికి గురవుతున్నారు. అధికారులు స్పందించి సెంట్రల్ లైటింగ్ దీపాలు వెలిగేలా చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.

చీకట్లోనే వ్యాపారాలు చేస్తున్నాం..

: జాకీర్ హుస్సేన్, చిరువ్యాపారి

కొన్ని సంవత్సరాలుగా బస్టాండ్ ప్రాంతంలో చిరువ్యాపారాలు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాం. కొన్ని నెలలుగా రాత్రి సమయంలో సెంట్రల్ లైటింగ్ దీపాలు వెలగకపోవడంతో చీకట్లోనే వ్యాపారాలు చేయాల్సి వస్తోంది. దీంతో గిరాకీలు లేకుండా పోతున్నాయి. దీని కారణంగా తమ వ్యాపారాన్ని ముందుగానే మూసివేయాల్సి వస్తోంది. అధికారులు వెంటనే సెంట్రల్ లైటింగ్ దీపాలు బాగుచేయించాలి.

ఐటీఐ కోర్సులలో ప్రవేశాలకు

దరఖాస్తుల ఆహ్వానం

నిజామాబాద్ అర్బన్, జూన్ 3 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఉపాధి మరియు శిక్షణ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రభుత్వ ఐటిఐ, ప్రైవేటు ఐటీఐ, మైనార్టీ ఐటిఐ, ఆధునిక సాంకేతిక కేంద్రాలలో ఆగస్టు 2025 సెషన్‌కు గాను ఐటిఐ కోర్సుల్లో ప్రవేశాలకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రభుత్వ బాలికల ఐటీఐ ప్రిన్సిపాల్, జిల్లా కన్వీనర్ యాదగిరి ఒక ప్రకటనలో తెలిపారు. జూన్ 2, 2025 నుంచి జూన్ 21, 2025 వరకు అడ్మిషన్ల ప్రక్రియ నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. జిల్లాలోని 5 ప్రభుత్వ ఐటీఐలతో పాటు 3 అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లు, 3 ప్రైవేటు ఐటీఐలలో అడ్మిషన్ల కోసం 14 సంవత్సరాలు పైబడిన అభ్యర్థులు అర్హులని అడ్మిషన్లకు వయస్సు పరిమితులు లేవని ఆయన తెలిపారు. అభ్యర్థులు కోర్సులు, విద్యార్హతలకు సంబంధించిన వివరాలను ఐటీఐ.తెలంగాణ.జీవోవి.ఇన్ వెబ్‌సైట్‌లో చూడాలన్నారు. అభ్యర్థులు అన్ని ఒరిజినల్ సర్టిఫికెట్లను స్కాన్ చేసి వెబ్‌సైట్‌లో రిజిస్ట్రేషన్ చేసుకొని అప్‌లోడ్ చేయాలన్నారు. దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు తమ ఎస్సెస్సీ మెమో ప్రకారం వివరాలు ఉండేలా చూసుకోవాలన్నారు. ఇతర వివరాలకు 9948195654, 9490057403 నెంబర్లను సంప్రదించాలన్నారు.

డిగ్రీ పరీక్షల్లో 678 విద్యార్థుల గైర్హాజరు

డిచ్‌పల్లి, జూన్ 3 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ విశ్వవిద్యాలయం పరిధిలోని డిగ్రీ పరీక్షల్లో మంగళవారం 678 మంది విద్యార్థులు పరీక్షలకు గైర్హాజరైనట్లు ఆడిట్‌సెల్ డైరెక్టర్ ప్రొఫెసర్ చంద్రశేఖర్ తెలిపారు. ఉదయం జరిగిన పరీక్షలో 3331 మందికి గాను 2992 మంది హాజరుకాగా 339 మంది గైర్హాజరు అయ్యారు. మధ్యాహ్నం జరిగిన పరీక్షకు 3185 మంది విద్యార్థులకు గాను 2854 మంది హాజరుకాగా 331 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారని ఆయన తెలిపారు.

పారిశుధ్యంపై అలసత్వం ప్రదర్శిస్తే చర్యలు

● నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్‌కుమార్



నగరంలో డ్రైనేజీలను పరిశీలిస్తున్న కమిషనర్ దిలీప్‌కుమార్

సుభాష్‌నగర్, జూన్ 3 (ఆంధ్రజ్యోతి):నగర పాలక సంస్థ పరిధిలో పారిశుధ్యంపై అలసత్వం ప్రదర్శిస్తే కఠిన చర్యలు ఉంటాయని కమిషనర్ దిలీప్‌కుమార్ అన్నారు. జిల్లా కేంద్రంలోని ఖానాపూర్‌లో మంగళవారం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టిన వంద రోజుల ప్రణాళికలో భాగంగా డ్రైనేజీల శుభ్రత పనితీరును పరిశీలించారు.ఖానాపూర్‌లోని రోడ్లు శుభ్రం చేయడం, మురికి కాలువలో దోమల బెడద నివారణకు ఆయిల్ బాల్స్ వేశారు. అనంతరం మానిక్‌బండార్‌లోని పలుప్రాంతాలను తిరిగి పారిశుధ్యంపై అవగాహన ర్యాలీ నిర్వహించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కమీషనర్ దిలీప్‌కుమార్ మాట్లాడుతూ నగరంలోని ప్రతీ ప్రాంతంలో డ్రైనేజీలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని మురికి కాలువలు రోడ్లపైన పారకుండా చూడాలన్నారు. మురికి నీరు ఎక్కువగా ఆగిన చోట దోమల బెడదను నివారించడానికి ఆయిల్‌బాల్స్ వేయాలన్నారు. పారిశుధ్యంపై అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం ఖానాపూర్ ప్రాంతంలో వంద రోజుల ప్రణాళికలో భాగంగా భారీర్యాలీ నిర్వహించారు.ఈకార్యక్రమంలో అసిస్టెంట్ కమీషనర్ జయకుమార్, మున్సిపల్ సిబ్బంది సాజిద్, ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

టీఎస్‌యూటీఎఫ్ బడిబాట కరపత్రాల ఆవిష్కరణ



టీఎస్‌యుటిఎఫ్ బడిబాట కరపత్రాలను ఆవిష్కరిస్తున్న డీఈవో

నిజామాబాద్ అర్బన్, జూన్ 3 (ఆంధ్రజ్యోతి): మన పిల్లలను మన ఊరిబడిలోనే చేర్పించాలని, ప్రభుత్వం ద్వారా నాణ్యమైన విద్య అందుతుందని, ఫీజుల భారం తగ్గుతుందని నినాదాలతో తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన ప్రచార జాత కరపత్రాలను మంగళవారం జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచే కార్యక్రమాన్ని టీఎస్‌యుటిఎఫ్ నిర్వహించడం అభినందనీయమని ఆయన అన్నారు. జిల్లాలోని ఉపాధ్యాయులంతా బడిబాట కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి సత్యానంద్, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు రమేష్, గంగారాం, రాజారాం, సాయన్న, తదితరులు పాల్గొన్నారు.

పాకాలలో టేకు దుంగల పట్టివేత



టేకు దుంగలను పట్టుకున్న ఫారెస్టు అధికారులు

సిరికొండ, జూన్ 3 (ఆంధ్రజ్యోతి): సిరికొండ అటవీ శాఖ రేంజ్ పరిధిలోని పందిమడుగు సెక్షన్ పాకాల సౌత్‌బీట్‌లో టేకు దుంగలను, సైజులను పట్టుకొని సిరికొండకు తరలించారు. పాకాల గ్రామంలో బాదావత్ బాల్య, బాదావత్ మహిపాల్, బాదావత్ నవ్య, బాదావత్ పీర్య, మాలావత్ జవర్‌లాల్‌లు టేకు సైజులను, దుంగలను నిలువ చేశారని అందిన సమాచారం మేరకు ఇన్‌చార్జి రేంజ్ అధికారి రవీంధర్ ఆధ్వర్యంలో సిబ్బంది పోలీసులతో కలిసి దాడులు చేశారు. ఈ దాడులలో 46 రౌండ్ కర్రలు, 86 సైజులుగా మార్చిన కర్రలను స్వాధీనం చేసుకొని సిరికొండకు తరలించారు. వీటి విలువ సుమారు లక్షకు పైగా ఉంటుం దని ఇన్‌చార్జి రేంజ్ అధికారి రవీందర్ తెలిపారు. ఈదాడులలో డిప్యూటీ రేంజ్ అధికారి గంగారాం,సెక్షన్ అధికారులు సాయికిరణ్,లచ్చయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

రెండు నెలల్లోనే పూర్తయిన చెక్‌డ్యాం నిర్మాణం



కప్పల వాగులో పూర్తయిన చెక్‌డ్యాం నిర్మాణ పనులు

సిరికొండ జూన్ 3 (ఆంధ్రజ్యోతి): మత్తడి వంతెన సమీపాన గల కప్పలవాగులో ప్రారంబించిన చెక్‌డ్యాం నిర్మాణ పనులు రెండు నెలల్లోనే పూర్తి కావడంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. సిరికొండ మండలం గడ్కోల్ గ్రామ సమీపాన గల కప్పలవాగులో 2.46 కోట్లతో నిర్మాణ పనులను నిజామాబాద్ రూరల్ శాసన సభ్యులు డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి ఎప్రిల్ 4న శంకుస్థాన చేశారు. సదరు కాంట్రాక్ట్ సంస్థ జూన్ నెల ఆరంబంలోనే పనులు పూర్తి చేసి అధికారులకు అప్పగించారు.నీటి పారుదల శాఖ ఈఈ, డీఈ ఏఈ లకు ఈ నెల 2న అప్పగించారు. ఈ చెక్‌డ్యాం నిర్మాణం వల్ల సమీ ప రైతాంగం తవ్వుకున్న బోరుబావుల్లో భూగర్భం జలాలు వృద్ధి చెందుతాయని రైతులు అనందపడుతున్నారు.

నగరంలో చైన్ స్నాచింగ్

నిజామాబాద్ అర్బన్, జూన్ 3 (ఆంధ్రజ్యోతి): నగరంలోని నాగారం 300 క్వాటర్స్ వద్ద ఓ మహిళ మెడలోంచి గుర్తుతెలియని దుండగులు బంగారు గొలుసు ఎత్తుకె ళ్లారు. మంగళవారం ఉదయం ఈ ఘటన చోటు చేసుకుంది. చందసావిత్రి అనే మహి ళ తన ఇంటి ముందు ఆకిలి ఊడుస్తుండగా గుర్తుతెలియని ఇద్దరు వ్యక్తులు ద్విచక్ర వాహనంపై వచ్చి ఆమె మెడలోంచి రెండున్నర తులాల బంగారు పుస్తెలతాడును లాక్కెళ్లినట్లు తెలుస్తుంది. బాధితురాలి సమాచారం మేరకు 5వ టౌన్ ఎస్సై గంగాధర్, సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు. ఆ ప్రాంతంలోని సీసీ కెమెరాలను పరిశీలించారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

ఫర్నిచర్ షోరూమ్‌లో అగ్నిప్రమాదం



మంటలు ఆర్పుతున్న ఫైర్ సిబ్బంది

నిజామాబాద్ అర్బన్, జూన్ 3 (ఆంధ్రజ్యోతి): నగరంలోని బైపాస్ రోడ్‌లోగల రాయల్ ఓక్ ఫర్నిచర్ షోరూమ్‌లో మంగళవారం తెల్లవారు జామున అగ్నిప్రమాదం జరిగింది. షోరూమ్‌లో షార్ట్‌సర్క్యూట్ వల్ల మంటలు చెలరేగి పొగలు రావడంతో రోడ్డు పై వెళ్లేవారు అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించడంతో హుటాహుటీన అక్కడికి చేరుకున్న ఫైర్ సిబ్బంది మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. ఫర్నీచర్ షోరూమ్‌లో కొంతమేర వస్తువులు అగ్ని ప్రమాద భారిన పడగా 10లక్షల లోపు ఆస్థినష్టం జరిగినట్లు తెలుస్తుంది. సంఘటన స్థలాన్ని జిల్లా ఫైర్ అధికారి పరమేశ్వర్, స్టేషన్ ఫైర్ ఆఫీసర్ శంకర్‌లు తమ సిబ్బందితో కలిసి చేరుకొని పరిస్థితిని అదుపులోకి తెచ్చారు.

సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు చేపట్టాలి

● అదనపు కలెక్టర్ అంకిత్



సమావేశంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ అంకిత్

నిజామాబాద్ అర్బన్, జూన్ 3 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు చేపట్టి వాటిని నియంత్రించడమే లక్ష్యంగా ప్రతీ ఒక్కరు పనిచేయాలని అదనపు కలెక్టర్ అంకిత్ అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో సంబంధిత అధికారులతో ఆయన మంగళవారం సమీక్ష నిర్వహించారు. జిల్లాలో ఎక్కడ కూడా డెంగీ, చికున్‌గున్యా, మలేరియా, టైఫాయిడ్, విషజ్వరాలు వంటివి ప్రబలకుండా క్షేత్రస్థాయిలో కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలన్నారు. ముఖ్యంగా డెంగీ ప్రబలకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని పారిశుధ్య పనులు పక్కాగా జరిగేలా నిరంతర పర్యవేక్షణ చేయాలన్నారు. దోమల నివారణకు అన్ని నివాస ప్రాంతాల్లో ఫాగింగ్ చేయించాలని, నీటి నిలువ ఉన్నచోట, మురికి కాల్వలలో ఆయిల్ బాల్స్ వేయాలన్నారు. రోజువారిగా పీహెచ్‌సీల నుండి సీజనల్ వ్యాధులకు సంబంధించి కేసుల నమోదు వివరాలను తెప్పించుకొని ఎక్కడైనా డెంగీ కేసులు నమోదైతే ఆ చుట్టుపక్కల నివాస గృహాల వద్ద నివారణ చర్యలు చేపట్టాలని అన్నారు. దోమల నివారణకు మందులను గ్రామ పంచాయతీలలో అందుబాటులో ఉంచాలని వారానికి కనీసం రెండు సార్లు తప్పనిసరిగా పిచికారి చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. నూతన విద్యాసంవత్సరం ప్రారంభం కానున్న నేపథ్యంలో అన్ని పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలు, రెసిడెన్షియల్ స్కూళ్లలో దోమల నివారణ చర్యలు చేపట్టాలన్నారు. రానున్న రోజుల్లో సీజనల్ వ్యాధులు మరింత ప్రబలే ఆస్కారం ఉన్నందున అప్రమత్తతతో కూడిన చర్యలు చేపట్టాలన్నారు. ఎక్కడ కూడా తాగునీరు కలుషితం కాకుండా నీటి సరఫరా చేయాలని అన్ని నివాస గృహాలు, సంస్థలలో వారంలో రెండు రోజులు డ్రైడే నిర్వహించాలన్నారు. సీజనల్ వ్యాధుల నిర్ధారణ కోసం ప్రజలు రాపిడ్ టెస్టులు చేయించుకునేందుకు వీలుగా టోల్‌ఫ్రీ నెంబర్ 9390653962 నెంబర్‌ను సంప్రదించాలన్నారు. అన్ని శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ జిల్లాలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా కట్టుదిట్టంగా వ్యవహరించాలన్నారు. ఈ సమావేశంలో జెడ్పీ సీఈవో సాయాగౌడ్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ రాజశ్రీ, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

అనుమతులు లేని పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

నిజామాబాద్ అర్బన్, జూన్ 3 (ఆంధ్రజ్యోతి):ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా అనుమతులు లేకుండా కొనసాగుతున్న ప్రైవేటు మరియు కార్పొరేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని ఏబీవీపీ నాయకులు మంగళవారం డీఈవో అశోక్‌కు వినతిపత్రం అందజేశారు. జిల్లాలో నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని లేదంటే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. అధిక ఫీజులతో పాటు కొన్ని పాఠశాలల్లో స్టేషనరీ, డ్రెస్సులు అమ్ముతున్నారని, ఎలాంటి గ్రౌండ్ లేకుండా నిర్వహిస్తున్నారని వాటిపై చర్యలు తీసుకోవాలన్నారు. కొన్ని స్కూళ్లు సీబీఎస్‌ఈ అఫిలియేషన్ లేకున్నప్పటికీ ఉన్నట్లు ప్రచారం చేసుకుంటూ అడ్మిషన్లు పొందుతున్నారని కావున వెంటనే వాటిపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో విభాగ్ కన్వీనర్ శశిధర్, బాలకృష్ణ, సిద్ధూ, అంబరిష్, సన్ని, ఈశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

డిచ్‌పల్లిలో యోగా ర్యాలీ

డిచ్‌పల్లి,జూన్ 3 (ఆంధ్రజ్యోతి):డిచ్‌పల్లి మండల కేంద్రంలో మంగళవారం 11వ యోగా ర్యాలీని డిచ్‌పల్లి ఆయుష్ ఆసుపత్రి ఆధ్వర్యంలో యోగా ఇన్స్‌ట్రక్టర్‌లు ఓంసాయి, స్వప్న, ఏడవ బెటాలియన్ డీఎస్పీ సత్యనారాయణ ఆధ్వర్యంలో భారీర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్స్‌ట్రక్టర్‌లు మాట్లాడుతూ ప్రతీ ఒక్కరు యోగా చేస్తే ఆరోగ్యంగా ఉంటారని ఆయన పేర్కొన్నారు.

సిమెంట్ రోడ్డు పనులకు శంకుస్థాపన

డిచ్‌పల్లి, జూన్ 3 (ఆంధ్రజ్యోతి): డిచ్‌పల్లి మండలంలోని ధర్మారం (బి) గ్రామంలో మంగళవారం ఎన్‌ఆర్‌ఈజీఎస్ ద్వారా మంజూరైన 15లక్షల రూపాయల సిమెంట్ రోడ్డు పనులకు డీసీసీ డెలిగేట్ వాసుబాబు స్థానిక కాంగ్రెస్ నాయకులు, అధికారులతో కలిసి భూమిపూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ ప్రతినిధులు, ఎంపీడీవో భూక్య లింగం, పంచాయతీ ఈవో బాలకృష్ణ, కాంగ్రెస్ నాయకులు పిచ్చేశ్వర్ రావు, తిరుపతిరావు, సోమనాథ్, మురళీ, బాబు, మైకేల్, రాజేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

డిచ్‌పల్లిలో వాహనాల తనిఖీలు

డిచ్‌పల్లి,జూన్ 3(ఆంధ్రజ్యోతి):డిచ్‌పల్లి 44వ నెంబర్ జాతీయ రహదారితో పాటు, నిజామాబాద్ 16వ జాతీయ రహదారిపై ఎస్సై ఎండీ షరీఫ్ ఆధ్వర్యంలో పోలీసులు మంగళవారం ముమ్మరంగా తనిఖీ లు నిర్వహించారు. హెల్మెట్ లేని, లైసెన్స్ లేని వాహనదారు లకు ఫైన్ లు వేశారు. ప్రతీ ఒక్కరు మొబైల్ మాట్లాడుతూ వాహనాలు నడప రాదని సూచించారు.

నేడు నగరంలో విద్యుత్ సరఫరాకు అంతరాయం

సుభాష్‌నగర్,జూన్ 3(ఆంధ్రజ్యోతి):నేడు నగరంలోని పలు ప్రాంతాల్లో విద్యుత్‌సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని నగర టౌన్-1 ఏడీఈ ఆర్.చంద్రశేఖర్ తెలిపారు. నగరంలోని మిర్చికంపౌండ్ సబ్‌స్టేషన్ పరిధి లోని అశోక్‌నగర్, కొజాకాలనీ, ఇస్లాంపూర్, ఎరుకల వాడ, నటరాజ్ థియే టర్, మక్కామసీద్, నిలోఫర్ స్కూల్, నిజాం కాలనీ, లలితామహల్, గంజ్ మార్కెట్, శివాజీచౌక్ ప్రాంతాల్లో ఉద యం 8గంటల నుంచి 9.30ల వరకు విద్యుత్ సరఫరాలో అంతరా యం ఉంటుందని విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

3వ రోజుకు చేరిన రిలే నిరాహార దీక్షలు

నవీపేట,జూన్3(ఆంధ్రజ్యోతి): అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని కోరుతూ మండల కేంద్రంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు మంగళవారం 3వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా దీక్ష శిబిరంలో పాల్గొన్న పలువురు మాట్లాడుతూ నవీపేటలో అర్హులైన లబ్దిదారులకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని లేనట్లయితే తమ ఆందోళన మరింత ఉధృతం చేస్తామని వారు పేర్కొన్నారు.

ప్రెస్టేజ్ ఆసుపత్రిలో అరుదైన చికిత్స

నిజామాబాద్ అర్బన్, జూన్ 3 (ఆంధ్రజ్యోతి): నగరంలోని ప్రెస్టేజ్ ఆసుపత్రిలో అరుదైన చికిత్స ద్వారా ఒక రోగికి పునర్జన్మ అందజేసినట్లు ప్రముఖ క్రిటికల్ కేర్ వైద్యురాలు ప్రతిమరాజ్, నెఫ్రాలజీ వైద్యుడు మోసిన్‌లు మంగళవారం తెలిపారు. ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఎడపల్లి మండలం కుర్నాపల్లికి చెందిన నవీన్ (35) శరీరంలోని ప్రధాన అవయవాలైన కిడ్నీ, లివర్, ఊపిరితిత్తులు, గుండె, నాడి వ్యవస్థ పనిచేయని పరిస్థితుల్లో ఆసుపత్రికి రాగా ప్రెస్టేజ్ ఆసుపత్రి వైద్యులు ఆయన చికిత్స పట్ల ప్రత్యేక శ్రద్ద చూపించి వైద్య పరంగా ఎక్కడ నిర్లక్ష్యం లేకుండా సకాలంలో వైద్యం అందించి ఆయనకు పునర్జన్మను పోసినట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఆసుపత్రి వైద్యులు వినోద్, డైరెక్టర్ కైఫ్ అలీ, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ప్రెస్టేజ్ ఆసుపత్రి వైద్యురాలు ప్రతిమరాజ్

పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలి

మోపాల్, జూన్ 3 (ఆంధ్రజ్యోతి): గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న ప్రభుత్వ, ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల్లో మౌలిక సదుపాయాలను కల్పించాలని కోరుతూ మంగళవారం ఏఐఎస్‌ఎఫ్ ఆధ్వర్యంలో ఎంఈవోకు వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా ఏఐఎస్‌ఎఫ్ మండల కన్వీనర్ నవీన్ కృష్ణ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు ఈనెల 12 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా పునఃప్రారంభం కానున్నాయని అన్నా రు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు లేక విద్యార్థులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. బాత్‌రూమ్‌లు కూడా మరమ్మతులు చేయాలని కోరారు. విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రమేష్, అనిల్, సురేష్ తదితరులు ఉన్నారు.

ప్రతిష్ఠాపన విగ్రహాల ఊరేగింపు



విగ్రహాలను ఊరేగిస్తున్న భక్తులు

నిజామాబాద్‌కల్చరల్, జూన్ 3 (ఆంధ్రజ్యోతి):జిల్లా కేంద్రంలోని సారంగపూర్ గ్రామంలోని ఆంజనేయస్వామి దేవాలయంలో నూతనంగా ప్రతిష్ఠించనున్న హనుమాన్ విగ్రహంను ఊరేగించారు. మంగళవారం గ్రామ పొలిమేర వద్ద భక్తులు మంగళహారతులతో పూజించి గ్రామంలోని పలువీధులగుండా ఊరేగించారు.ఆలయానికి చేరుకున్న హనుమాన్ విగ్ర హానికి పండితులు ప్రత్యేక పూజలు జరిపి ఆలయంలో ఉంచారు. ఆలయ ప్రతిష్ఠాపన పూజలు బుధవారం నుంచి ప్రారంభమై శుక్రవారం వరకు కొనసాగనున్నాయి.ఈనెల 6వతేదీన వేదపండితులు కంధాళై రాఘవాచార్య నేతృత్వంలో జరుగనున్న ప్రతిష్ఠాపనకార్యక్రమానికి విద్యారణ్య భారతి స్వామి హాజరుకానున్నారు.

నిత్యానంద ఆశ్రమానికి నిప్పు

మోపాల్,జూన్ 3 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ముదక్‌పల్లి, సిర్పూర్ గ్రామాల మధ్యలో ఉన్న నిత్యానంద ఆశ్రమానికి గుర్తుతెలియని వ్యక్తులు సోమవారం రాత్రి నిప్పు పెట్టారని బాధితులు మోపాల్ ఎస్సై యాదగిరిగౌడ్‌కు వినతిపత్రం సమర్పించారు. గత కొన్ని రోజుల నుంచి ఈ స్థలం భూ వివాదంగా మారింది. కావాలనే కొందరూ ఆశ్రమం గుడిసెకు నిప్పు పెట్టారని బాధితులు పేర్కొన్నారు.నిందితులను పట్టుకొని కఠినంగా శిక్షించాలని కోరారు.బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

ప్రారంభమైన 10వ తరగతి సప్లిమెంటరీ పరీక్షలు

నిజామాబాద్ అర్బన్, జూన్ 3 (ఆంధ్రజ్యోతి): 10వ తరగతి సప్లిమెంటరీ పరీక్షలు మంగళవారం ప్రారంభమయ్యాయి. జిల్లా వ్యాప్తంగా 3 పరీక్ష కేంద్రాలలో ఉదయం 9.30ల నుంచి మధ్యాహ్నం 12.30ల వరకు పరీక్ష నిర్వహించారు. మొదటి లాంగ్వేజ్ పరీక్షకు మొత్తం 179 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 130 మంది హాజరుకాగా 49 మంది గైర్హాజరయ్యారు. తొలిరోజు పరీక్ష ప్రశాంతంగా జరిగినట్లు జిల్లా విద్యాశాఖ అధికారి తెలిపారు.

మహిళా హత్య కేసును ఛేధించిన పోలీసులు

● నందిపేట పోలీసుస్టేషన్‌లో వివరాలు వెల్లడించిన ఆర్మూర్ రూరల్ సీఐ శ్రీధర్



నందిపేట పోలీసుస్టేషన్‌లో కేసు వివరాలను వెల్లడిస్తున్న సీఐ శ్రీధర్‌రెడ్డి

నందిపేట,జూన్ 3(ఆంధ్రజ్యోతి): నందిపేట మండలం ఐలాపూర్ గ్రామ శివారులో మే నెల 26న ఓ మహిళా హత్య కేసును పోలీసులు ఎట్టకేలకు ఛేధించారు. ప్రధాన నిందితుడిని బాల్కొండ మండలం చిట్టాపూర్ ఎక్స్‌రోడ్డు వద్ద మధ్యాహ్నం పట్టుకొని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. ఈ కేసు విషయమై బాల్కొండ మండల కేంద్రంలో సీఐ కార్యాలయంలో విలేఖరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రూరల్ సీఐ శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ నందిపేట మండలం ఓ గ్రామానికి చెందిన ఓ మహిళకు ఆలూర్ మండల కేంద్రానికి చెందిన గొల్లపెద్ద గంగాధర్ అనే వ్యక్తి మే నెల 26న సోమవారం వారంతపు సంతలో మాయామాటలు చెప్పి తన బైక్‌పై ఆమెను ఘటన స్థలానికి తీసుకువెళ్లాడు. అక్కడ జరిగిన గొడవ కారణంగా సదరు మహిళను చంపాలనే ఉద్ధేశంతో ఆమె చీర కొంగుతో ఉరితీయాలని అను కున్నాడు, ఆమె ప్రతిఘటించడంతో గొల్ల గంగాధర్ తలకు ఉన్న తువాలతో మహిళ గొంతు చుట్టూ తిప్పి ఉరితీసి చంపేశాడు. సీపీ సాయి చైతన్య ఆదేశాల మేరకు పోలీసులు మూడు బృందాలుగా ఏర్పడి నిందితుడి కోసంగాలింపు చర్యలు ముమ్మరం చేశారు. తనను పోలీసులు వెతుకుతున్నారనే సమాచారంతో నిందితుడు నిర్మల్ జిల్లాలోని బంధువుల ఇంటికి వెళ్లాలని నిర్ణయించుకున్నాడు. ఆదే ఉద్దేశంతో నిర్మల్‌కు వెళ్తుండగా నమ్మదగిన సమాచారం మేరకు బాల్కొండ మండలం చిట్టాపూర్ చౌరస్తాలో పట్టుకున్నట్లు తెలిపారు. నిందితుడు గొల్ల పెద్ద గంగాధర్ నుంచి ద్విచక్ర వాహనం, సెల్‌ఫోన్, తువాలను స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. ఈ కేసులో చాకచక్యంగా వ్యవహరించి ఛేధించిన ఆర్మూర్‌రూరల్ సీఐ శ్రీధర్‌రెడ్డి, నందిపేట ఎస్సై చిరంజీవి, హెడ్‌కానిస్టేబుల్స్ నరేందర్, సుదర్శన్, కానిస్టేబుల్స్ అనీల్, అంబర్ సింగ్, సిబ్బందిని ఆర్మూర్ ఏసీపీ వెంకటేశ్వర్ రెడ్డి అభినందించారు.

రెవెన్యూ సదస్సులు ప్రారంభం

(ఐదో పేజీ తరువాయి)

అధికారులు సిద్ధమయ్యారు. జిల్లాలో ప్రారంభమైన రెవెన్యూ సదస్సులో కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు డిచ్‌పల్లి మండలం సుద్దులం, ధర్పల్లి మండలం గోవింద్‌పల్లిలో జరిగిన రెవెన్యూ సదస్సులో మంగళవారం పాల్గొ న్నారు. రెవెన్యూ సదస్సు ఉద్దేశాలను రైతులకు వివరించారు. రాష్ట్ర వ్యవసాయ రైతు కమిషన్ సభ్యుడు గడుగు గంగాధర్ నిజామాబాద్‌లోని సీఎస్‌ఐ గ్రౌండ్‌లో నిర్వ హించిన రెవెన్యూ సదస్సులో పాల్గొన్నారు. భూభారతి చట్టం అమలుపై రైతులకు అవగాహన కల్పించారు. భూసమస్యలను చట్టానికి లోబడి పరిష్కరించాలని కోరారు. జిల్లాలోని 32 మండలాల్లో ప్రారంభమైన ఈ సదస్సులో ఆర్‌డీవోలు రాజేంద్రకుమార్, బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో పర్యవేక్షిస్తున్నారు. జిల్లాలో భూభారతి చట్టం అమలుతో పాటు రెవెన్యూ సదస్సుల ద్వారా వచ్చే ఫిర్యాదులను పరిశీలించి పరిష్కరిస్తామని కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు తెలిపారు. ఈనెల 20 వరకు సదస్సులను నిర్వహించి దరఖాస్తులను రైతుల నుంచి స్వీకరిస్తామని తెలిపారు. సదస్సులు పూర్తయిన తర్వాత క్షేత్రస్థాయిలో పర్యటించి పరిష్కరిస్తామని ఆయన తెలిపారు.

వన మహోత్సవానికి సర్వం సిద్ధం

(ఐదో పేజీ తరువాయి)

వీటితోపాటు మున్సిపాలిటీ పరిధిలోనర్సరీలో సైతం మొక్కలను పెంచుతున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా వన మహోత్సవం ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రారంభం కాగానే జిల్లాలో ప్రారంభం చేయడానికి సిద్ధంగా ఉన్నారు.

వివిధ శాఖల లక్ష్యం...

జిల్లా యంత్రాంగం వన మహోత్సవానికి వివిధ శాఖల వారీగా లక్ష్యాన్ని నిర్దేశించింది. జిల్లాలోని వివిధ శాఖలకు మొక్కలను పంపిణీ చేసి మొక్కలను కాపాడే విధంగా వారికి ఆదేశాలు జారీ చేసింది. పంచాయతీరాజ్, మున్సిపల్ కార్పొరేషన్, బోధన్, ఆర్మూర్, భీంగల్ మున్సిపాలిటీలకు కలిపి 49లక్షలకు పైగా లక్ష్యాన్ని నిర్దేశించింది. వీటితో పాటు అటవీ శాఖకు 64 వేలకు పైగా, ఎక్సైజ్ డిపార్ట్‌మెంట్‌కు 88వేలు, ఉద్యానవన శాఖకు 38వేల 300, పోలీస్ శాఖకు 18వేల 400, వీటితో పాటు వివిధ డిపార్ట్‌మెంట్లకు లక్ష్యాన్ని నిర్దేశించింది. మొత్తంగా జిల్లాకు 51లక్షల 49వేల 300 మొక్కలను టార్గెట్‌గా నిర్ణయించింది. ఇటీవలే వన మహోత్సవంపై ఉన్నతాధికారులు సమీక్ష నిర్వహించారు. సమీక్షలో వన మహోత్సవానికి అందరూ సిద్ధంగా ఉండాలని ఆదేశాలు జారీ చేశారు.

పశువులకు గొంతువాపు వ్యాధి నిరోధక టీకాలు

మాక్లూర్,జూన్ 3(ఆంధ్రజ్యోతి): మండలంలోని గొట్టుముకుల గ్రామంలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో మంగళవారం పశువులకు గొంతువాపు, జబ్బవాపు టీకాలను వేసినట్లు మండల పశువైద్యాధికారులు డాక్టర్ కిరణ్‌దేశ్‌పాండే, డాక్టర్ ఉమమసాహెద్ లు తెలిపారు. ఇట్టి అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో పశువైద్య సిబ్బందితో పాటు రైతులు పాల్గొన్నారు.

ఆల్ ఇండియా ర్యాంకు సాధించిన

ఉషోదయ కళాశాల విద్యార్థి



విష్ణువర్ధన్ (ఫైల్)

బోధన్‌రూరల్,జూన్3(ఆంధ్రజ్యోతి): బోధన్ పట్టణంలోని ఉషోదయ కళాశాల విద్యార్థి ఏ. విష్ణువర్ధన్ జేఈఈ అడ్వాన్స్ పరీక్ష ఫలితాల్లో ఆల్ ఇండియార్యాంక్ సాధించాడని కళాశాల డైరెక్టర్ దుష్యంత్ కుమార్ తెలిపారు.మంగళవారం సాయంత్రం ఆయన మాట్లాడుతూ జేఈఈ అడ్వాన్స్ పరీక్ష ఫలితాల్లో ఆల్ ఇండియా 1102 ర్యాంకు సాధించాడని వివ రించారు. .బోధన్ మండలం పెంటా ఖుర్దు గ్రామానికి చెందిన విష్ణు వర్ధన్ ఆల్ ఇండియా ర్యాంకు సాధించడంతో విద్యార్థిని, అతని తల్లిదం డ్రులను కళాశాల యాజమాన్యం, పెంటాఖుర్దు గ్రామస్థులు అభినందిం చారు. గ్రామానికి మంచి గుర్తింపు తెచ్చాడని కొనియాడారు. ఉషోదయ కళాశాల విద్యార్థులు వరుసగా పరీక్ష ఫలితాల్లో రాష్ట్ర స్థాయి ర్యాంక్‌లు సాధిస్తుందని పట్టణ ప్రముఖులు అధికారులు, అభినందించారు.

రాంపూర్ గ్రామ పంచాయతీని సందర్శించిన డీఎల్‌పీవో శ్రీనివాస్

డిచ్‌పల్లి, జూన్ 3 (ఆంధ్రజ్యోతి):డిచ్‌పల్లి మండలంలోని రాంపూర్ సచివాలయాన్ని మంగళవారం డీఎల్‌పీవో శ్రీనివాస్ మంగళవారం ఆకస్మికంగా సందర్శించారు. గ్రామంలో తాగునీటి సమస్య, ఇంటి పన్నుల వసూళ్లపై ఆయన ప్రత్యేక సిబ్బందిని అడిగి తెలుసుకు న్నారు. తాగునీటి ఎద్దడి రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని మురికి కాలువలను ఎప్పటిక ప్పుడు శుభ్రంగా ఉంచాలని ఆయన సూచించారు.

చికెన్ ధరలు

రకం	లైవ్	విత్‌స్కిన్	స్కిన్‌లెస్
సుగుణ (కిలో)	రూ.110	రూ.190	రూ. 220
వెన్‌కాబ్(కిలో)	రూ.120	రూ.200	రూ. 230

బంగారం ధరలు

బిస్కెట్ (10 గ్రా.)	ఆర్నమెంట్(10 గ్రా.)	వెండి(10 గ్రా.)
రూ.97,800	రూ.90,300	రూ.1035

సినిమా గైడ్ నిజామాబాద్

పీవీఆర్ మల్టీప్లెక్స్.. వేణుమాల్

స్క్రీన్-1 : మిషన్ ఇంపాజిబుల్ (ఇంగ్లీష్) (10.55, 7.20)
: కరాటే కిడ్ లెజెండ్స్ (2.25)
: బూల్ చౌక్ మాఫ్ (హిందీ) (4.40, 10.50)
స్క్రీన్-2 : బూల్ చౌక్ మాఫ్ (హిందీ) (11.00)
: సింగిల్ (1.40, 7.35)
: భైరవం (4.25, 10.20)
స్క్రీన్-3 : కరాటే కిడ్ లెజెండ్స్ (తెలుగు) (11.25)
: షష్టిపూర్తి (1.40)
: శుభం (4.45)
: కరాటే కిడ్ లెజెండ్స్ (ఇంగ్లీష్) (7.45, 10.00)
స్క్రీన్-4 : ఫైనల్ డిస్టినేషన్ బ్లడ్ లైన్స్ (తెలుగు) (11.05, 4.15)
: శుభం (1.35)
: ఖలేజా (6.45)
: ఫైనల్ డిస్టినేషన్ బ్లడ్ లైన్స్ (ఇంగ్లీష్) (10.20)

ఉషాప్రసాద్ మల్టీప్లెక్స్..

స్క్రీన్-1 :ఖలేజా (10.30, 4.30)
:భైరవం(1.30, 7.35)
స్క్రీన్-2 :ఘటికాచలం (11.00)
:ఖలేజా (1.30, 7.30, 10.35)
: షష్టిపూర్తి (4.35)
స్క్రీన్-3 : లవ్ కరూ యార్ (హిందీ) (11.00)
: నారీవేట (1.30)
:ఘటికాచలం (4.30)
: సింగిల్ (7.30)
: షష్టిపూర్తి (10.20)

లలితామహాల్ : భైరవం (11.15, 2.15, 6.15, 9.15)
దేవి : కరాటే కిడ్ లెజెండ్స్ (11.15, 2.15, 6.15, 9.15)
నటరాజ్ : కేసరి చాప్టర్-2 (11.15, 2.15, 6.15, 9.15)
విజయ్ : ఖలేజా (11.15, 2.15, 6.15, 9.15)

- నిజామాబాద్ అర్బన్